



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 09 జూలై 2025

పేజీలు 17




ఇంతింతై.. వటుడింతై!

అన్నింటా సొమ్ము ఒకరిది.. సోకొకరిది..

# కలెక్షన్ మే(ప్మా)మ్.. 'స్కాములు'!

- మెప్మాలో అక్రమ సంపాదనే లక్ష్యంగా అడుగులు
- కనిపించని మోపిడ్ ఎలక్ట్రికల్ స్కూటర్లు, ఆ శిక్షణ కుట్టు మిషన్లు
- 1.80 లక్షల మంది గ్రూపు సభ్యులున్నా ప్లాస్టిక్ నియంత్రణలో పీడీ నత్త వైఖరి
-రుణాలు, శిక్షణ, పేదరిక నిర్మూలనలో అడుగడుగునా దోపిడి
- ఆడిట్ జరిపించాలంటున్న ఎన్జీవోస్, అవినీతి వ్యతిరేక పోరాట కమిటీలు
- వామ్మో 15 యేళ్ల పైబడి ఒకే చోటే పదోన్నతులతో పీడీగా..

2లో

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఆ పేరు చెప్పడానికి చూడడానికి చాలా ఇంపుగా ఉంటుంది. కానీ అందులోని లోటుపాట్లను, అవినీతి, అక్రమాలను తొంగి చూస్తే మాత్రం వామ్మో మెప్మా వారందరికీ ఉదయాన్నే ఉప్మా అన్నట్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాన్ని నీరుగారుస్తూ ఆ శాఖలోని కొందరు ముఖ్య అధికారులు సొంత వ్యయ, ప్రయాసలు వీడి అన్నింటా సొమ్ము ఒకరిది సోకొకరిది అన్నట్లుగా అక్రమ సంపాదనే లక్ష్యంగా అడుగులు వేస్తూ ప్రభుత్వానికి దొంగ లెక్కలు ప్రదర్శిస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా అధికారులుగా మహానటుల్లాగా నటిస్తున్నారు.

## కలెక్షన్ మ్యామ్ స్కామ్!

ఉమ్మడి అనంతపురం జిల్లాలో తానే అధికారిణి అని చెప్పుకుంటున్న ఆ అధికారిని విషయానికి వస్తే ఆమె అప్పట్లో అర్హత లేని ఆ అధికారి వద్ద బంట్రోత్తుగా పనిచేసింది , ఆయన చెప్పే ఫైల్స్ తెస్తూ ఆయన చెప్పేవన్నీ ఊకొడుతూ అలా ఒకే చోటే అనంతలో ఉద్యోగ ప్రస్తావన ప్రారంభించిన ఆమె మెప్మా అడ్మిన్ ఆఫీసర్ గా, అనంతపురం టి పి ఆర్ ఓ గా, ఆ తర్వాత ఉమ్మడి అనంతపురం జిల్లా మెప్మా పిడిగా ఇంతింతై వటుడింతై

# సచివాలయ అధికారులతో పనులు చేయించుకోవాల్సిన బాధ్యత లేదా..?

- మండల స్థాయి అధికారులపై ఎమ్మెల్యే జేసీ ఫైర్
- స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనకు ప్రతి అధికారి కృషి చేయాలి..



తాడిపత్రి, మేజర్ న్యూస్:సచివాలయ అధికారులతో బాధ్యతగా పనులు చేయించుకోవాల్సిన బాధ్యత లేదా అని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మండల స్థాయి అధికారులపై ఫైర్ అయ్యారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నఅన్ని విభాగాల ప్రభుత్వ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ అధికారులతో బాధ్యతగా పనులు చేయించుకోవాల్సిన బాధ్యత మండల స్థాయి అధికారులదే అన్నారు.అసలు ఎందుకు

మిగతా 2లో



# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

04 పేజీలో

# మారని శివకుమార్!

5లో

- పైసలు ఇస్తే ఎవరికైనా మెడికల్ సర్టిఫికెట్..
















# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను హీరేహాళ్ మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి ,బీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు తొండ వెంకటేశులు, సీనియర్ నాయకులు సింగాడి జగదీష్, రామ్ తుల్లా, జిల్లా కార్యదర్శి సందీప్ పటేల్ ఆధ్వర్యంలో మంగళ వారం మండలవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన రాష్ట్రానికి, ప్రజలకు మెరుగైన సేవలు గుర్తు చేసుకుంటూ, కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ కార్యదర్శి భోజరాజు నాయక్, శర్మాస్ వలి, శివారెడ్డి, ఎర్రి స్వామి, సింగాడి మంజు నాథ్, సింగాడి నాగరాజు, ఇమ్రాన్, జయరాంరెడ్డి, పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు..

# రోడ్డు ప్రమాద బాధితుడికి బిజెపి నాయకుల పరామర్శ

**– ఆసుపత్రికి వెళ్లి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేసిన చక్రధర్ యాదవ్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నార్పల దగ్గర మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాస్కర్ అనే వ్యక్తికి అనంతపురం జిల్లా బిజెపి నాయకులు ఆవుల చక్రధర్ యాదవ్ అం డగా నిలిచారు. మంగళవారం ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న భాస్కర్ కు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా చక్రధర్ యాదవ్ మాట్లాడుతూ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న భాస్కర్ కు వైద్య ఖర్చులు నిమిత్తం తమ వంతు సహాయంగా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నార్పల చెందిన దామోదర్, ఆశావాది రవి ,వాల్మీకి నాగేంద్ర, బుక్కరాయసముద్రం మండల కన్వీనర్ చంద్రమోహన్ రెడ్డి , శింగనమల అసెంబ్లీ కన్వినర్ రవి రాజు ,హౌసింగ్ బోర్డు చెందిన చంద్రశేఖర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలను మండలంలోని నాగలాపురంలో వైయస్సార్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ అభిమానులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి కోసం తనదైన ముద్ర వేసుకున్న తమ అభిమాన నాయకుడు జన్మదిన వేడుకలను గ్రామంలో ఘనంగా కే కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ అభిమానులు గన్ని గౌడ, ముకుందా, నాగరాజు, మంజు, పాండు, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గోటుకూరులో ఘనంగా మొహరం వేడుకలు

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని గోటుకూరు కూడేరు, కదరగుంట, చోళ సముద్రం గ్రామంలో మొహరం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సోమవారం గ్రామంలో పెద్ద సరిగెత్తు సందర్భంగా ప్రజలు పీర్ల స్వాములకు చక్కెర చదివింపులు చదివించారు. మంగళవారం పీర్ల స్వాములను జల్లికి తరలించారు. ఉదయం నాలుగు గంటలకే పీర్ల స్వాములను గ్రామంలో పురవీధుల గుండా ఊరేగించారు. ప్రజలు పీర్లకు మొక్కులను తీర్చుకున్నారు. ఉదయం 8 గంటలకు పీర్ల స్వాములు అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి పీర్లను జల్లికి తరలించారు. ఈ సందర్భంగా యువత పెద్ద ఎత్తున తప్పెట్ల నడుమ అలావ్ ఆడారు. సాయంత్రం ఏడు గంటలకు పీర్ల జల్లి కార్యక్రమం ముగిసింది. కూడేరు పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.



# సచివాలయ అధికారులతో పనులు చేయించుకోవాల్సిన బాధ్యత లేదా..

మొదటి పేజీ తరువాయి

నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని అసంపూర్తి వ్యక్తం చేశారు.ప్రతి గ్రామాన్ని క్షేత్రస్థాయిలో వెళ్లి పర్యవేక్షించాల్సిన బాధ్యత తమది అని మరోసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం అధికారులకు ఏ అవసరం ఉన్న తనకు ఫోన్ చేయొచ్చు అని,లేదంటే స్వయాన తననే కలవచ్చని తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్–2047 సాధనకు ప్రతీ ఒక్క అధికారి కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఆశయసాధనకు అధికారులు పనిచేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని అన్నారు.జిల్లా ప్రత్యేక అధికారి మల్లికార్జున, తాసిల్దార్ సోమశేఖర్, ఎంపీడీవో ఫజల్ బాషా, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇంతింతై వటుడింతై..

# కలెక్షన్ మే(ప్మా)మ్.."స్కామ్‌లు"!!

మొదటి పేజీ తరువాయి

అన్నట్లుగా ఒకే చోటే 15 ఏళ్లకు పైబడి అలా అలా ఉద్యోగంలో ఎదిగిపోయి కలెక్షన్ మ్యామ్ లో స్కామ్ లు తలపించేలా అంతటా హాట్ టాపిక్ గా మారిపోయింది. అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన కొన్ని వివరాలను పరిశీలిస్తే ... పేదరిక నిర్మూలన పేరిట కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు వివిధిగా రుణాలు, చిన్న చిన్న వ్యాపారాలకు ప్రోత్సహింపు, శిక్షణ కార్యక్రమాలతో ఉపాధి కల్పించి మహిళలను మహారాణుల్లగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఆ ప్రభుత్వాల లక్ష్యం, ఉద్దేశం ఉమ్మడి అనంతలో కమిషన్ల కక్కుర్తి, తప్పుడు లెక్కచారాలు, గతంలో ఎప్పుడో చేసినవి ఇప్పుడు చేసినట్లుగా చూపించుకుంటూ నయా దందాకు ఆ శాఖలోనీ ఓ ముఖ్య అధికారిణి పాల్పడుతున్నట్టుగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉదాహరణకు.. సొమ్ము ఒకరిది సోకొకరిది.. అనంతనగరంలోని ఒకటవ రోడ్డులో గత రెండు నెలల కిందటే పేపర్ ప్లేట్స్ వ్యాపారాన్ని మొదలుపెట్టిన ఆ చిరు వ్యాపారుల దగ్గరికి వెళ్లి జూలై 4న పేపర్ ప్లేట్స్ యూనిట్ ను ఓపెన్ చేస్తున్నట్లుగా కలరింగ్ ఇచ్చారు. పై అధికారులకు సైతం ఈ విధంగా ప్లాస్టిక్ నియంత్రణకు పాటుపడుతున్నట్లుగా చిరు వ్యాపారులను వీరే ఉద్ధరిస్తున్నట్లుగా తప్పుడు నివేదికలు పంపుతున్నారు. అదేవిధంగా మహిళల శానిటరీ ప్యాడ్స్ ఎలా తయారు చేయాలి అని మహిళలకు శిక్షణ ఇవ్వాల్సి ఉండగా ఎవరో ఒక లెక్సా అనే కంపెనీ తయారుచేసిన ప్యాడ్స్ ను వీరే దగ్గరుండి అమ్మించడం విశేషం. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 18 వేల మహిళ గ్రూపులు ఉన్నాయి, ఒక్కో గ్రూపుకు 10 మంది చొప్పున మొత్తంగా 1.80 లక్షల మంది సభ్యులు ఉన్నారు. వారంతా ఎక్కడ ఉన్నారు, గత రెండు సంవత్సరాల నుండి వీరు స్వచ్ఛందంగా చేసిన కార్యక్రమాలు ఏమిటి, అనంతపురం నగరపాలక సంస్థలో కమిషనర్ బాలస్వామి శక్తికి మించి ప్లాస్టిక్ నియంత్రణపై దృష్టి సారిస్తుంటే ప్లాస్టిక్ నియంత్రణ విషయంలో ఈ మెప్మా ఉన్నతాధికారిణి కంప్యూటర్ సేద్యం చేస్తుందన్న విమర్శలు దుమారం రేగుతున్నాయి. అందుకు ఉదాహరణ లేకపోలేదు.. ఇటీవల అనంత నగరంలోని క్లాక్ టవర్ వద్ద అనంతపురం నగరపాలక సంస్థ ఓ స్టాల్స్ ను ఏర్పాటు చేసింది. ఆ స్టాల్లో ఓ స్వచ్ఛంద సంస్థ స్వచ్ఛందంగానే మహిళల చేత తయారు చేయబడిన బట్ట సంచుల బ్యాగులు, పాత చీరలతో తయారు చేసిన బ్యాగులు వేలాది మంది మహిళలకు ఉపాధి కల్పించి మరి తమ సేవను చాటుకుంటే, మన అనంతపురం మెప్మా అధికారులు మాత్రం ఆ బట్ట సంచుల తయారీ ఉదయం ఎవరిది అన్నది అందరికీ తెలిసిన ఆ కీర్తిని సైతం మొహమాటం లేకుండా వారి ఖాతాలో జమ చేసుకున్నారు. ఇదే కాదు సొంతంగా మహిళలతో ప్లాస్టిక్ రహిత వస్తువులు తయారు చేయించేది మానేసి రాజు రోడ్ లోని ఒక సెట్ షాప్ లో కొన్ని వస్తువులు కొనుగోలు చేసి అక్కడ సైతం ఏదో ఉద్ధరించినట్లుగా క్లాక్ టవర్ స్టాల్ లో ఫోటోలకు కలరింగ్ ఇస్తూ ఉన్నతాధికారుల వద్ద ఏదో సాధించినట్లు నివేదికల పంపడం విశేషం.

ఆ రాపిడ్ ఎలక్ట్రికల్ స్కూటర్లు, శిక్షణ కుట్టు మిషన్లు ఎక్కడ?

ఇటీవల మెప్మా తరపున బజాజ్ కంపెనీ కి సంబంధించిన పదుల సంఖ్యలో రాపిడ్ ఎలక్ట్రికల్ మోటార్ స్కూటర్ల మంజూరయ్యాయి, ఆ స్కూటర్లు ఎవరికి ఇచ్చారు, తీసుకున్న వారికి లైసెన్స్ ఉన్నాయా, నెల కిందటే ఇచ్చామని చెబుతున్న ఆ స్కూటర్లను ఎవరు వాడుతున్నారు, ఇదే కాదు కుట్టు మిషన్లకు సంబంధించి మహిళలకు శిక్షణ ఇచ్చి మిషన్లు ఇచ్చామని చెబుతున్నారు, ఎంతమంది మహిళలకు కుట్టు మిషన్లు ఇచ్చారు అన్నది వీరి దొంగ లెక్కలకు రాష్ట్ర స్థాయిలో ఉన్న ఆపై ఉన్నతాధికారులకే తెలియాల్సి ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మెప్మాలో అవినీతి అక్రమాలు తారస్థాయికి చేరాయని కొంతమంది స్వచ్ఛంద సంస్థలు లిఖితపూర్వకంగానే మెప్మా పీడీ విశ్వ జ్యోతి కి విచారణ జరపండని అర్జీలు సమర్పించారని తెలిసింది అయితే వాటిని సైతం అటకెక్కించి వసూళ్లకు తెరలేపారని సమాచారం. ఇలా ప్రతిదీ ఆ శాఖలో రుణాల మంజూరు మొదలు అన్నింటా అక్రమాలు జరిగాయని తెలుస్తోంది, వీటన్నింటిపై జిల్లా కలెక్టర్ ఆడిటింగ్ చేయించాలని అవినీతి వ్యతిరేక పోరాట కమిటీ, సమాచార హక్కు చైతన్య వేదిక తరపున కొండయ్య కోరుతున్నారు. పలుమార్లు మెప్మా పిడికి విన్నవించిన అర్జీలను అటకెక్కించిందని, ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని ఆయన కోరుతున్నారు. ఈ ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధం చి రాష్ట్రస్థాయిలో ఉన్న ఆ నిజాయితీ అధికారి ఐఏఎస్ తేజ్ భరత్ క్షేత్రస్థాయిలో విచారణ జరిపేలా చొరవ చూపాలని కోరుతున్నారు.

# న్యూఢిల్లీకి వెళ్లిన జిల్లా కలెక్టర్

**09వతేదీన న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయ డిఎంఎఫ్ వర్క్‌షాప్‌నకు హాజరు కానున్న అనంతపురం జిల్లా కలెక్టర్.**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయ డిఎంఎఫ్ వర్క్‌షాప్‌నకు అనంతపురం జిల్లా కలెక్టర్ హాజరు కానున్నారు. జూలై 9, 2025 న న్యూ ఢిల్లీ నందు జరిగే జాతీయ డిఎంఎఫ్ (%ణవీఖీ%) వర్క్‌షాప్‌కు హాజరు కావడానికి రాష్ట్ర పరిశ్రమలు %ఁ% వాణిజ్యం (గనులు) శాఖ ప్రభుత్వ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ డి.కె., అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ లకు ప్రభుత్వం నుంచి అనుమతి ఇవ్వబడింది. ఈ మేరకు జాతీయ డిఎంఎఫ్ వర్క్‌షాప్‌నకు హాజరయ్యేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండలంలోని మైదుగోళం, కంచి సముద్రం గ్రామాలలో మంగళవారం వ్యవసాయ అధికారులు.పొలం పిలుస్తోంది నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని డి. శ్రీలత మాట్లాడుతూ ఖరీఫ్ 2025 కి సంబంధించిన ఇన్సూరెన్స్ రైతులు చెల్లించే విధానం గురించి, మట్టినామూనాలను అనుసరించి ఎరువుల వాడకం, సూక్ష్మ పోషకాల ముఖ్యత్వం, విత్తనశుద్ధి, ఈ- పంట గురించి, పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ -పంట యందు నమోదుచేసుకోవాలని తెలియ చేయడం జరిగింది. సెరికల్చర్ టి ఏ యాసీన్, మల్బెర్రీస్ షెడ్స్, తోటల పెంపకం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మైదుగోళం సర్పంచ్ రామచంద్ర రెడ్డి, కంచి సముద్రం నాయకులు శ్రీరామ్ రెడ్డి, వి ఎస్ ఏ హరి బాబు, రైతులు పాల్గొన్నారు.



## జనం హృదయాల్లో నిలిచిన మహనీయుడు దివంగత వైయస్సార్

**-ఉరవకొండలో ఘనంగా వైయస్సార్ 76వ జయంతి వేడుకలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనునిత్యం ప్రజల శ్రేయస్సు కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి అని, అందుకే ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎర్రి స్వామి రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, సర్పంచ్ మీనుగలలిత, జడ్పిటిసి ఏసీ పార్వతమ్మ, పార్టీ సీనియర్ నాయకులు బసవరాజు, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ అన్నారు. పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కవిత హోటల్ కూడలి వద్ద మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొడికె గోవిందు, మూలగిరిపల్లి ఓబన్న, విశ్రాంత ఉపాధ్యాయులు ఎర్రి స్వామి, సోమశేఖర్, అంగడాల అంజి, వడ్డే ఆంజనేయులు, శంకర్, సర్పంచ్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** చిన్నారులు, కిశోర బాలికలు, మహిళలు రక్తహీనత సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి నిర్మూలన పట్ల ఆశాలు వారిలో విస్తృత అవగాహన పెంచాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మంగళవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ నాగ రంగయ్య ఆశాలకు రక్తహీనత లక్షణాలు, ఐరన్ పోలిక్ మాత్రలు, సమతుల ఆహారం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కేంద్రం నుంచి హాజరైన మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి మానసిక ఒత్తిడి నుంచి బయటపడేందుకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ఎండి షఫీ బాల్య వివాహాల నియంత్రణ, టీనేజ్ గర్భధారణ నివారణ చర్యలు, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎంలు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ కలిగిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం 10వ తరగతిలో విశేష ప్రతిభ మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు తాడిపత్రి విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు సీతారామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేసి తాడిపత్రి విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రథమ శ్రేణి విద్యార్థిని అయిన దేదీప్య నకు (581మార్కులు) రూ.5వేలు, ద్వితీయ శ్రేణి విద్యార్థి విక్రం రెడ్డి నకు (570 మార్కులు) రూ.3వేలు, తృతీయ శ్రేణి విద్యార్థినికి తరుణి (566 మార్కులు) రూ.2వేలు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. దేదీప్య, విక్రమ్ రెడ్డి విద్యార్థులు ఐఐఐటి ఇడుపులపాయకు ఎంపిక అయినందుకు ప్రధానోపాధ్యాయుడు సీతారామాంజనేయులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ యాదవ్, రవికుమార్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో త్వరలో చేపడుతున్న భోజనశాల నిర్మాణం కొరకు విశ్రాంత సంఘ సభ్యులైన రిటైర్డ్ హెచ్ఎం చంద్రశేఖర్ 25 వేల రూపాయలు గతంలో ఇదే పాఠశాలలో పని చేసిన పి అశ్వత్థ రెడ్డి పదివేల రూపాయలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ ప్రెసిడెంట్ సత్యప్రసాద్ రెడ్డి, సంఘ సభ్యులు కుల్లాయి రెడ్డి, అశ్వత్ రెడ్డి, హనుమంత రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రమణ రాజు, చంద్రశేఖర్, కృష్ణయ్య, కరుణాకర్, పుల్లారెడ్డి, వీరారెడ్డి, శివయ్య పాల్గొన్నారు.

## రూ.10లక్షల నిధులతో 'పల్లెవనం' కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనితగ్గుపర్తి గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ నిధులు నుంచి రూ.10లక్షలతో ఒక ఎకరంలో పల్లె వనం మరియు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటుకు సర్పంచ్ దబ్బర మౌనిక ఆధ్వర్యంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, విస్తరణ అధికారి డి. శివరంజని, పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్, గ్రామ నాయకులు మాజీ సింగల్ విండో అధ్యక్షులు వెంకట నాయుడు, సీనియర్ నాయకులు కొన%శీ%కి రాధాకృష్ణ మూర్తి, మొరుసు జయరాములు, కాంట్రాక్టర్, కాకర్ల రఘు ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎ వన్నూర్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్‌తో ప్రతి ఇంట్లో సంతోషాలు - ఎంపీ





**గుత్తి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంట్లో సంతోషంగా ఉంటుందని ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ. పేర్కొన్నారు సుపరిపాలన తొలి అడుగులో భాగంగా ఎంపీ లక్ష్మీ నారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మంగళవారం 12, 13వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఏడాది పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధితో పాటు పెద్దల సంక్షేమ కోసం పాలన కొనసాగిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అందరికి డబ్బులు పంపించడం జరిగిందన్నారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందజేయడం జరిగిందన్నారు.

**మొక్కలు నాటిన ఎంపీ :** మండలంలోని కరిడికొండ గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద మామిడి మొక్కలను మంగళవారం యంపి అంబికా వెంకటశివుడు యాదవ్ గుమ్మనూరు ఈశ్వర్ నాటారు. అనంతరం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుణ్యవతి, యంపిడిఓ ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి, చికెన్ శీనా, ప్రతాప్, ప్రధాన కార్యదర్శి పల్లా సాంబశివ యాదవ్ మాజీ యంపిపి వీరభద్రయ్య, నరశింహులు, మాజీ సర్పంచ్ వెంకటరాముదు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బెలుగుప్పలో వైయస్సార్ 76వ జయంతి వేడుకలు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో 76వ వైయస్సార్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ సర్కిల్ లో ఉన్న వైయస్సార్ విగ్రహంకు మండల కన్వీనర్ మచ్చన్న, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు శివలింగప్ప, యువజన అధ్యక్షుడు భరత్ రెడ్డి, దుద్దేకుంట రామాంజనేయులు, శ్రీనివాసులు, రామేశ్వర రెడ్డి, గోవింద రెడ్డి, వెంకట్ రెడ్డి, కర్ణాకర్, సర్పంచులు రామిరెడ్డి రమేష్, రుద్రానంద, పురుషోత్తం, మారుతి, ఎర్రి స్వామి, కేశవరెడ్డి, ఎంపీటీసీ ప్రసాద్ పూలమాలలు వేసి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికు ఘన నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రైతును రాజు చేసింది వైఎస్ఆర్ అని కొనియాడుతూ వైయస్సార్ కు జోహర్లు చెబుతూ అనంతరం కేక్ కటింగ్ చేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దేవనాథ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, గురుమూర్తి, చెకే తిప్పేస్వామి, పూల ప్రసాద్, శీనా నాయక్, నరిగన్న, పాలు తిప్పేస్వామి, బాబు రెడ్డి నరసింహారెడ్డి, వేణుగోపాల్, తిమ్మారెడ్డి, అశోక్ యాదవ్, జగన్, విద్యా, నారాయణస్వామి, నరేంద్ర, సుంక నాయక్, గోవింద నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మేలు చేయటానికే మమ్మల్ని సీఎం ఇంటింటికి పంపుతున్నారు

**- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు పట్టణం 23వ వార్డు నందు పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వార్డ్ లోని ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక పేదల ఇంటికి సంవత్సరానికి 3ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించారు. వయోవృద్ధులకు 3వేలు ఉన్న పెన్షన్ 4వేలకు ఒకేసారి పెంచారు. గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యం తోనే వాళ్ళ సమస్య తెలుసుకునేందుకు ఎమ్మెల్యే లు అందరిని చంద్రబాబు నాయుడు ఇంటింటికి పంపుతున్నారని ప్రజా శ్రేయస్సు కొరకు పని చేసే నాయకుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బి ఎస్ కృష్ణారెడ్డి, 23వ వార్డ్ఇన్చార్జి, చెట్లు శ్రీనివాసులు, కె.వి వినోద్ కుమార్, మార్కెఫెడ్ స్టేట్ డైరెక్టర్ కేసి హరి, యాదవ ఫెడరేషన్ స్టేట్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, పట్టణ, మండల అధ్యక్షులు గుణశేఖర్, రామన్న చౌదరి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు ఆనంద్, గుమ్మనూరు వెంకటేశులు, సప్తయర్ హనుమంతు, మాజీ కౌన్సిలర్ అంజి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఫజుల్లా, పెంచలపాడు వెంకటేశులు, తదితరులతో పాటు గుంతకల్లు మండల మరియు పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు, 23వ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పశువుల ఎరువుతో మొక్కల ఆరోగ్యం శ్రేయస్కరం

**పాలికి, హంచనహాల్ గ్రామాల్లో పొలం పిలుస్తోంది**




విడపనకల్లు, మేజర్ న్యూస్ : ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైతులు సేంద్రియ సాగులో భాగంగా పశువుల ఎరువు వినియోగిస్తే నేల సారవంతమై, మొక్కలు ఆరోగ్యవంతమై ఆశించిన దిగుబడి వచ్చేందుకు అవకాశం ఉంటుందని జిల్లా రైతు శిక్షణ కేంద్రం ఏవో లక్ష్మీనరసింహులు, విడపనకల్ మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని పాలికి, హంచనహాల్ గ్రామా పొలాల్లో ఏవో హెచ్. పెన్నయ్య రైతులతో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఖరీఫ్ సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై ఏవో దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కైలాస్, వి ఏ ఏ రమేష్ నాయక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

### - సహకరించిన సెల్ఫోన్ యజమాని అరెస్ట్
### వారి వద్ద నుంచి 12 లక్షల విలువైన బంగారం సెల్ఫోన్లు స్వాధీనం - డీఎస్పీ శ్రీనివాసులు.



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :ఇళ్లలోకి ప్రవేశించి బంగారు నగలు దొంగతనం చేసే, సెల్ ఫోన్స్, ల్యాప్ టాప్ లు దొంగతనం చేసే అంతరాష్ట్ర దొంగ విక్కి ఏ షామీర్ అతను దొంగలించిన సెల్ ఫోన్స్ ను కొనుగోలు చేసిన కమల నగర్ లోని ఫరూఖ్ మొబైల్ షాప్ యజమాని ఫరూఖ్ ఖాన్ లను అరెస్ట్ చేసి వారి నుంచి 6 తులాల బంగారు గాజులు, 12 సెల్ ఫోన్స్, రెండు ల్యాప్ టాప్ లు ఒక స్కూటీ రికవరీ చేసి వారిని రిమాండ్ తరలించినట్లు డిఎస్పి తెలియజేశారు. మీరు దొంగలించిన దొంగ సొత్తు విలువ సుమారు 12 లక్షలు ఉంటుందని డిఎస్పి తెలియజేశారు.

## అనంతపురంలోని అల్ట్రాటెక్ సున్నపురాయి గనికి..

### గనుల మంత్రిత్వ శాఖ ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ నుంచి 5-స్టార్ రేటింగ్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : సుస్థిర మైనింగ్లో అత్యుత్తమ ప్రతిభకనబరిచినందుకు గాను అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్కు చెందిన పదమూడు సున్నపురాయి గనులు 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, గనుల మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తింపు పొందాయి. రాజస్థాన్లోని జైపుర్లో జులై 7, 2025న జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో ఈ గుర్తింపులను ప్రకటించారు. ప్రతిష్టాత్మకమైన 5-స్టార్ గుర్తింపును గెలుచుకున్న గనులలో ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్ భాగమైన తుమ్మలపెంట సున్నపురాయి గని ఒకటి. ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం జిల్లాలో ఉన్న అల్ట్రాటెక్ ఇంటిగ్రే టెడ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఇది. ఈ యూనిట్ ప్రతిష్టాత్మకమైన 5-స్టార్ గుర్తింపును గెలుచుకోవడం ఇది వరుసగా మూడవ సంవత్సరం. ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్ తన మైనింగ్ ప్రాంతంలో నీటి సంరక్షణ, గ్రీన్ బెల్ట్ అభివృద్ధి, కమ్యూనిటీ నిమగ్నత, సమీపంలోని అనేక గ్రామాలను దత్తత తీసుకోవడం వంటి వాటి ద్వారా ఈ యూనిట్ ఇతర వాటి నుండి ప్రత్యేకంగా నిలిచింది.

## ఘనంగా వైఎస్ఆర్ 76వ జయంతి



చిలమత్తూరు, మేజర్ న్యూస్: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బతికిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వేణు రెడ్డి హాజరై బస్టాండ్ ఆవరణలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు సురేష్ కుమార్ రెడ్డి, గిరీష్ రెడ్డి, దివాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర రెడ్డి 76వ జయంతి వేడుకలు



లేపాక్షి, మేజర్ న్యూస్ : పేదల పాలిట దేవుడిగా మారి..వైద్య శాఖలో ఎన్నో పథకాలు 108 ,104, ఆరోగ్యశ్రీ పథకాలను ప్రవేశపెట్టి..మాట ఇస్తే మడమ తిప్పం.. అలుపు ఎరగని తిరుగులేని దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత వై.ఎస్. రాజశేఖర రెడ్డి 76వ జయంతి వేడుకలు లేపాక్షి మండలం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లేపాక్షి బస్టాండ్లోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.గుడ్డం పల్లి వేణు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లేపాక్షి మండల కన్వీనర్ సయ్యద్ నిస్సార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి గజమాల వేసి, అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంజిన రెడ్డి, మాజీ ఎంపీటీసీ లు మల్లన్న, ఎం.చలపతి, బోర్ల అంజినరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు రామాంజి, కో ఆప్షన్ సభ్యులు బషీర్, మాధవ రెడ్డి , హనోకు, నరసప్ప , ఈ.శ్రీనివాసులు, రామంజి, సోషల్ మీడియా ఇంచార్జ్ శ్యాంప్రసాద్ రెడ్డి,జన, పవన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని పండుగ చేసిన నేత వైఎస్ఆర్

### - సంక్షేమానికి నిర్వచనం చెప్పిన నాయకుడు - వైఎస్ఆర్ జయంతిలో మెట్టు విశ్వనాథ్ రెడ్డి



రాయదుర్గం, మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా వున్న దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, సంక్షేమానికి నిర్వచనం చెప్పిన మహనీయుడు. వ్యవసాయం దండగ అని చంద్రబాబు రైతులను అవహేళన చేస్తే, రైతు లేనిదే రాజ్యం లేదు అని అన్నదాతకు అండగా నిలబడి వ్యవసాయాన్ని పండుగ చేసి రైతు పక్షపాతిగా ముద్ర వేసుకున్న మహానేత. దేశానికి అన్నం పెట్టే కర్షకుడికి జై కిసాన్ అనే నినాదంతో జేజేలు పలికిన నాయకుడు దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మెట్టు విశ్వనాథ్ రెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని పార్టీ నాయకులతో కలిసి తన స్వగృహంలో వైఎస్ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వైఎస్ఆర్ మస్తిష్కం నుండి వెలువడిన పథకాలైన రైతు రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్, వడ్డీలేని రుణాలు, 108, ఆరోగ్యశ్రీ, ఫీజురియంబర్స్ మెంట్ లాంటి పథకాల తో పేదప్రజల గుండెల్లో కొలువై వున్నాడని కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడే నాయకుడు ఎలా వుంటాడో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రజల అవసరాలను తెలుసుకుని పథకాలు అమలు చేసిన నాయకుడు కాబట్టే ఆయన ప్రజల మనిషిగా, మహామనిషిగా పేరు గడించాడని అన్నారు. అందుకే ఆయన దూరమై 16 సంవత్సరాలైనా రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. తండ్రి స్ఫూర్తితోనే తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా తండ్రికి తగ్గ తనయుడుగా ముద్రవేసుకున్నారన్నారు. . అనంతరం శాంతినగర్ 74 ఉడేగోళం వద్ద నున్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేంద్రరెడ్డి, చుంచుల నాగప్ప, పొరాళు శివ, వరికూటి అంపారెడ్డి, మాధవరెడ్డి,వెంకటరెడ్డి, పారాకు గోవిందరాజులు, దిలావర్ భాష తో పాటు పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, వివిధ మండలాల కన్వీనర్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మనిషి కనబడితే వడ్డీ..

### - ప్రతిరోజు వడ్డీ.. వారం వడ్డీ,, నెల వడ్డీ, నెలవడ్డీలు కట్టకపోతే, చక్రవడ్డీ, చక్రవడ్డీ కట్టకపోతే బారువడ్డీ. వడ్డీలు వసూలు
### -వడ్డీల వసూలు చేస్తూ రక్త పిశాచాలుగా మారుతున్న వడ్డీ వ్యాపారులు.
### - వడ్డీ వ్యాపారులపై జిల్లా పోలీసులు ఉక్కు పాదం

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని రాణి నగర్ భవాని నగర్ బుడ్డప్ప నగర్ టీవీ టవర్ ఐదవ రోడ్డు కమలానగర్లలో వడ్డీ వ్యాపారులు వడ్డీలకు ఇస్తూ అప్పు తీసుకున్న వారిపై తీవ్రస్థాయిలో జూలు ప్రదర్శిస్తూ ఎన్నో సంవత్సరాలుగా వడ్డీలకు వడ్డీలు వేస్తూ వసూలు చేస్తున్నారు. వడ్డీ వ్యాపారుల చేతిలో వేల మంది ప్రజలు నలిగిపోయారు చాలామంది వడ్డీలు కట్టలేక అనంతపురాన్ని వదిలిపెట్టి వలస వెళ్లిపోయారు అప్పు తీర్చలేక మహిళలు అడ్డదారులతోకి అప్పు తీరుస్తున్న పరిస్థితి లేకపోతే వడ్డీ రాయుళ్ల చేతులలో బలైపోతున్న పరిస్థితి ఎన్నో రోజులుగా ఎవరికి చెప్పుకోవాలో తెలియక చేసిన అప్పు తీర్చలేక వడ్డీలు కట్టలేక సతమతమవుతూ ఎన్నోసార్లు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతూ అప్పు తీసుకున్న వారు బాధపడుతున్న పరిస్థితి. ఏం చేయాలో దిక్కుతిలేని పరిస్థితుల్లో ఉన్న బాధితులకు రెండు రోజుల క్రితం రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ యాదవ్ ప్రకటనతో హర్షం వ్యక్తం చేస్తున్నారు ఒక్కొక్కరుగా పోలీస్ స్టేషన్లకు వచ్చి తమ బాధకు పరిష్కారం చూపాలనీ, ధైర్యంగా వస్తున్న పరిస్థితి. రెండు రోజుల క్రితం బాబ్జాన్ వడ్డీ వ్యాపారుల చేతులలో దెబ్బలు తిని పోలీసులను ఆశ్రయించగా పోలీసులు వడ్డీదారులపై తీవ్ర స్థాయిలో కౌన్సిలింగ్ ఇచ్చిన పరిస్థితి అంతేకాకుండా ఎవరైనా బాధితులు ఉంటే స్టేషన్లకు రావాలని సిఐ శ్రీకాంత్ గారు చెప్పడంతో అనంతపురం నగర ప్రజలు ఈ ప్రకటన చూసి తమ బాధను వెళ్ళబోసుకుంటున్నారు, మళ్లీ వచ్చి అప్పు కట్టమని దౌర్జన్యం చేస్తే ఏం చేయాలని శ్రీకాంత్ని ప్రశ్నించగా ఎల్లప్పుడూ పోలీసులు అందుబాటులో ఉంటారని 100కు కాల్ చేయాలని పోలీస్ స్టేషన్లకు వచ్చి సమస్యలు చెబితే కచ్చితంగా పరిష్కారం చూపుతామని బాధితులకు భరోసా ఇచ్చారు ఎవరైనా దౌర్జన్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్లకు వచ్చి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు అనంతపురం నగరంలో ఉన్న వడ్డీ వ్యాపారులకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు ఎవరైనా అప్పు తీసుకుంటే వారు ఇచ్చిన డాక్యుమెంట్ పత్రాలను కోర్టుకు వేసి వసూలు చేసుకోవాలని అంతే తప్ప వారిపై దాడులు చేస్తే కాల్ మనీ కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు దీంతో అక్రమార్కులు రికమండేషన్ల బాధపడ్డారు ఎంతమందితో ఫోన్లు చేయించినప్పటికీ పోలీసులు తగ్గేదేలే అంటూ వడ్డీ వ్యాపారులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు బాధితులకు భరోసా ఇస్తున్నారు ఎన్నో సంవత్సరాలుగా పట్టిపీడిస్తున్న వడ్డీ వ్యాపారుల భరతం పడుతున్న సిఐ శ్రీకాంత్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## విఠోబస్వామికి హంసవాహన సేవ

**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలో విఠల రుక్మిణిదేవి సమేత విఠోబస్వాముల వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం విఠోబస్వామిని హంసవాహనంపై ఊరేగించారు. పట్టణ పురవీధుల గుండా దిండి భజనలు చేస్తూ పాండురంగ స్వామి భక్తి గీతాలాపనలతో ఊరేగింపు కొనసాగింది. దారి పొడవునా భక్తులు స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం భక్తు లకు అన్నదానంతో పాటు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.



## పోలీసు సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఉత్తర్వుల మేరకు ...అనంతపురం జిల్లాలో పోలీసుల సంక్షేమంలో భాగంగా జిల్లాలోని పోలీసులకు ఈరోజు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని పోలీసు ఆసుపత్రిలో మాస్టర్ హెల్త్ చెకప్ చేయించారు. అనంతపురం సబ్ డివిజన్ , ఏ.ఆర్ , మినిస్టీరియల్ సిబ్బందితో పాటు హోంగార్డుల వరకు షుగర్, బి.పి, ఇ.సి.జి, లివర్ ఫంక్షనింగ్, కిడ్నీ ఫంక్షనింగ్, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ , విటమిన్ డి, బి12, సి.బి.పి, తదితర రక్త పరీక్షలు నిర్వహించారు. జిల్లాలోని మిగితా సబ్ డివిజన్ల పోలీసులకు హెల్త్ చెకప్ నిర్వహించనున్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, పోలీసు యూనిట్ ఆసుపత్రి వైద్యులు వెంకటేశ్వర్లప్రసాద్ , ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్ , రాముడు, బాబు, సి.ఐ లు శాంతిలాల్, జయపాల్ రెడ్డి, ఆర్ ఎస్ ఐ రమేష్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు

**– జిల్లా వ్యాప్తంగా పోలీసుల సూచనలు**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : డ్రగ్స్ జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ వాడకం-దుష్పరిణామాలపై అవగాహన చేశారు. ఈసందర్భంగా ఆయా పోలీసు అధికారులు మాట్లాడుతూ... చాలా మంది తెలియకుండానే డ్రగ్స్ కు బానిసలుగా మారుతుండటం మనం చూస్తున్నామన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తి జీవితమే లేకుండా చేస్తాయన్నారు. డ్రగ్స్ నియంత్రణపై ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. సమాజంలో ఉన్న డ్రగ్స్ మాఫియా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని... పట్టుబడినా, సంబంధమున్నా ఎంతటి వారినైనా వదిలి పెట్టమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పాఠశాలలు, కళాశాలల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల మొక్కలు నాటిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ వామ ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మంగళవారం కదిరి రూరల్ మండలంలోని ముత్యాల చెరువు గ్రామ పంచాయతీ లో తండా వద్ద వెంకట నాయక్ ఉపాధి హామీ పథకం కింద పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె రైతు వెంకట నాయక్ పొలంలో 1.40 సెంట్లు లో పండ్ల మొక్కల పెంపకం చేపట్ట గా.. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పండ్ల మొక్కను నాటి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రైతు అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని తెలియజేశారు. రైతులు వ్యవసాయంలో నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ పథకం ద్వారా విరివిగా పండ్ల తోటల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఓవైపు పండ్ల మొక్కలు పెంచుకోవడం తో పాటు అంతర పంటగా వేరు శనగ, టమోటా, పూల తోటలు సాగు చేసుకోవచ్చని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్ప , ఉపాధి హామీ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మామిడి మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండలం మూలప్పగారిపల్లికి చెందిన మహిళా రైతులకు సంబంధించిన పొలాలకు మామిడి మొక్కలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పంపిణీ చేసిన మామిడి మొక్కలను మహిళా రైతు సరస్వతికి చెందిన 2.50 ఎకరాల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. ఈ కార్య క్రమంలో పలు శాఖల అధికారులు, ఏపీవో రఘునాథ్ రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, నాయకులు, ఉన్నారు.



# మారని శివకుమార్!

## – పైసలు ఇస్తే ఎవరికైనా మెడికల్ సర్టిఫికెట్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** రొక్కం వైద్యో సర్టిఫికెట్ అంటూ ఒక ప్రముఖ ప్రభుత్వ డాక్టర్ చేస్తున్న అవినీతి పనులను 'మేజర్ న్యూస్' ఇదివరకే ఒక కథనంతో ఉన్నతంగా ఉన్నత అధికారులకు తెలియజేశాము. అయితే ఆయనలో ఈ కథనంలోని శివకుమార్ ఎవరు కాదండోచ్ అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పనిచేస్తున్న మెడికల్ సూపరింటెండెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ అడ్మిన్ అంతా నా ఇష్టం అన్నట్లుగా మెడికల్ సర్టిఫికెట్ జారీలో చేతివాటం ప్రదర్శిస్తున్నాడు. అందుకు ఉదాహరణకు మచ్చుకు ఒకటి తీసుకుంటే అనంతపురం జిల్లా, అనంతపురం మండలం కురుగుంట గ్రామంలో నివసిస్తున్న లేట్ సీతారామయ్య కుమారుడు డి. శ్రీనివాసరావు ఇదివరకే జిల్లా అధికారులకు, జిల్లా న్యాయమూర్తికి సవివరంగా ఇతని అవినీతిని వివరించాడు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు స్వీపర్ గా పని చేస్తున్న బాబయ్య తన కుటుంబ అవసరాల నిమిత్తం రూ, 5 ఐదు లక్షలు ఇచ్చినట్లుగా శ్రీనివాసరావు తెలిపారు. అయితే బాకీ డబ్బులకు గాను చెక్ ఇవ్వగా ఆ చెక్కు బౌన్స్ అయింది. జిల్లా కోర్టు నందు ఈ చెక్ బౌన్స్ కేసును సమర్పించగా ట్రైయిలర్ కోర్టు అనుకూలంగా 11-7-2019న తీర్పు ఇవ్వడం జరిగింది. ట్రయిల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఆపిలెంట్ కొర్టును ఆశ్రయించడం జరిగిందని, అక్కడ బాబాయ్ కు











వ్యతిరేకంగా శ్రీనివాసరావుకు అనుకూలంగా తీర్పు ను ట్రైల్ కోర్టు ఇచ్చింది. అయితే సదరు బాబయ్య గౌరవ హైకోర్టు ఆశ్రయించి రెండవ అప్పిలు దాఖలపరిచారు. అందులో భాగంగా రిలీవ్ ఆర్డర్ ను ఆధారంగా చేసుకొని 8 -6 - 2022 వ తేదీన అనంతపురం నందు రిలీవ్ అయినాడు. ఇలా మొత్తం తంతు జరగడానికి 27 రోజులు సమయం పట్టింది. 27 రోజులు కూడా బాబయ్య సబ్ జైలు అనంతపురం నందు శిక్ష అనుభవించాడు. ఇది ఇలా ఉంటే ఓ ప్రభుత్వ ఉద్యోగి 48 గంటల పైన జైలు నందు ఉంచకూడదు. అయితే ఇవన్నీ ప్రభుత్వానికి బాబయ్య తెలియజేయకుండా ఉద్యోగంలో జాయిన్ అయినాడు. ఇక్కడే అసలు కథ మొదలైంది. ఫేక్ సర్టిఫికెట్ డాక్టర్ శివకుమార్ బాబాయ్ కు సంబంధించిన వివరాలు తెలుసో తెలియకో తెలియదు గాని ఏకంగా జైల్లో ఉన్న సమయంలో మెడికల్ సర్టిఫికెట్ మంజూరు చేశాడు. ఇలా తలా తోక లేకుండా కేవలం డబ్బుకి ఆశపడి డాక్టర్ శివకు మార్ ఫేక్ సర్టిఫికెట్ ఇచ్చినందుకు ఇతనిపై తగిన చర్యలు తీసుకో వాలని శ్రీనివాసరావు ఇదివరకే ఉన్నతంగా ఉన్నత అధికారులకు జిల్లా జడ్జికి తన విన్నపాన్ని సమర్పించాడు. అయితే జైల్లో ఉన్న ఖైదీకి.. 28-3-2022న ఎలా మెడికల్ సర్టిఫికెట్ ఇచ్చారు అన్నదానిపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించి డాక్టర్ శివకుమార్ పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




జైల్లో ఉన్న ఖైదీకి ఇచ్చిన ఫేక్ మెడికల్ సర్టిఫికెట్



MEDICAL CERTIFICATE

ఫేక్ మెడికల్ సర్టిఫికెట్



OFFICE OF THE II SPECIAL MAGISTRA[TE]
ANANTAPURAM Dated: 08-06-2[022]

RELEASE MEMO

The Superintendent, District-Jail, Ananthapuram is hereby [directed to] release the accused by name Sake Babaiah, S/o S. Babaiah W[ho is] accused in I.A. 2/22in CRLRC No.348/22 in C.C. No.204/2018 on [the] the Hon'ble High Court of A.P. at Amaravathi is ordered to be re[leased on] bail. The bail bonds is herewith enclosed for execution and return [if no] longer required in any other case.

SPECIAL MAGIST[RATE]
ANANTHAPUR[AM]

To
The Superintendent,
District - Jail,
Ananthapuram.

XEROX COPY
SUPERINTENDENT

జైలు నుండి బాబయ్య రిలీజ్ అయిన ఆర్డర్ కాపీ

## పండ్ల మొక్కలను సద్వినియోగం చేసుకోండి



పామిడి, మేజర్ న్యూస్: మండలం లోని రైతులు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకంను సద్వినియోగం చేసుకోని ఆర్థికాభివృద్ధి చెందాలని ఎంపీడీఓ తేజోత్స్న పేర్కొన్నారు. పామిడి రెవెన్యూ పొలం లోని అలీ మహమ్మద్ పొలంలో మంగళవారం ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మండలానికి 239 ఎకరాలు కేటాయించారన్నారు. ప్రస్తుతం 34 ఎకరాలలో పండ్ల మొక్కలు సాగు చేసేందుకు మంజూరు చేశామన్నారు. ఆసక్తిగల రైతులు తమ దరఖాస్తు చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాస రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, జనసేన మండల అధ్యక్షుడు ధనుంజయ, టీడీపీ నాయకులు బొమ్మా మోహన్ కృష్ణ, కుమార్, శ్రీరాములు, తిమ్మప్ప, రాజు, సూరి పాల్గొన్నారు.

## సంతే బిదనూరు గ్రామంలో పొలం పిలుస్తోంది

హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండల పరిధిలోని సంతే బిదనూరు , బేవినహళ్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఆర్.సురేంద్ర నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న సాగులో సస్య రక్షణ ,ఎరువుల యాజమాన్యం గురించి తెలియచేయడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకంలో పట్టాదారు పాస్బుక్ కి ఆధార్ లింక్ లేని కారణంగా కొంత మంది లబ్దిదారుల జాబితాలో పేర్లు లేవని వాటికొరకు లింక్ చేయించుకొన్న యడల వారికి పథకం వర్తిస్తుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రవీంద్ర, చంద్ర శేఖర్, దిల్షాద్ ,గ్రామ పెద్దలు, రైతు సోదరులు పాల్గొన్నారు.



# చెట్లను పెంచడం బాధ్యతగా తీసుకోవాలి..

**పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు.**

**రామగిరి మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పథకం అంటే కేవలం కూలి పనులకు వెళ్లడం మాత్రమే కాదని.. అందులో చాలా రకాలు ఉన్నాయని.. వాటన్నింటినీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామంలో కోడూరు రాకేష్ అనే రైతుకు చెందిన నాలుగు ఎకరాల పొలంలో 280 చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం రైతులకు ఒక వరం లాంటిదన్నారు. ప్రస్తుతం రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో 900 ఎకరాల్లో, అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు మండలాల్లో 850ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం మంజూరైందన్నారు. ఒక్కో మొక్క 64 రూపాయలు చొప్పున రవాణా



ఖర్చులతో సహా ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం కింద వచ్చే అన్నింటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రామ్మూర్తి నాయుడు కన్వీనర్ సుధాకర్ మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు మారుతీ ప్రసాద్, శ్రీధర్ నాయుడు, మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు ,పోలేపల్లి ప్రభాకర్, తిమ్మయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలోనే అభివృద్ధితోపాటు అన్ని పథకాలు అమలు చేస్తున్నాం..

**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**
**మారుమూల గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం..**

**రామగిరి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం ఇది అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామంలో ఆమె సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్తూ ఏడాదికాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పథకాల పేర్లు చదువుతూ మీ ఇంట్లో ఎన్ని పథకాలు వచ్చాయి అని ఆరా తీశారు. కొన్నిచోట్ల ఒకటి రెండు పథకాలు అందలేదని చెప్పగా వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఏడాది కాలంలోనే గ్రామీణ ప్రాంతాల్లో కూడా అభివృద్ధి చేసి చూపించామన్నారు. మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి



ఫలాలు అందాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. మరో రెండు నెలల్లో అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాలు కూడా అందిస్తామన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది పాలన గురించి వివరించడమే కాకుండా ప్రజల సమస్యలు కూడా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# ఘనంగా మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో మాజీ సిఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి సర్కిల్లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు నివాళులర్పించారు. వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి కార్యాలయం నుంచి పి ఆర్ టి సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అందించారన్నారు. పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ యావత్ భారతదేశం గర్వించదగ్గ నాయకుడు మన దివంగత నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి ఐదు సంవత్సరాల మూడు నెలలో ముఖ్యమంత్రిగా పనిచేసే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మెచ్చిన ఏకైక నాయకుడు అని కొనియాడారు. వైయస్ఆర్సీపీ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి బుచ్చిరెడ్డి గారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూమాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకు, కులాలకు, మతాలకు, అతీతంగా పరిపాలన అందించారని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



కార్యాలయంలో మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా 31 మంది వైసీపీ నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మాసపల్లి సాయికుమార్, బుచ్చి రెడ్డి గారి ప్రభాకర్ రెడ్డి, చందమూరు నారాయణరెడ్డి, కేతా లోకేష్, గోరకాటి పురుషోత్తం రెడ్డి, అత్తర్ జిలాన్ భాష, చింత ఎల్లయ్య, బ్రహ్మయ్య ఆచారి, మేడాపురం వెంకటేష్, చాంద్ భాషా, అమీర్ భాషా, బాల్ రెడ్డి, నీలూరి ప్రకాష్, కత్తె పెద్దన్న, సంజీవ్ మోహన్, వార్డ్ ఇన్చార్జి కౌన్సిలర్లు వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల తోటల ద్వారా రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి

**- ఎంపీడీవో సాయి మనోహర్**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పండ్ల తోటల అభివృద్ధి ద్వారా రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వసంతపురం చింతలపల్లి గ్రామపంచాయతీ నందు పండ్ల మొక్కలు, ఆదాయ వనరులు, గ్రామీణాభివృద్ధికి దిక్షిషులపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి ఇన్చార్జ్ మహేష్, డిడిఓతో పాటు, ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వసంతపురంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్, దోమ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పండ్ల మొక్కల నాటే కార్యక్రమం విజయవంతం కావడం జరిగిందని తెలిపారు. అనంతరం మామిడి వంటి పండ్ల మొక్కలను నాటడం జరిగిందన్నారు. భవిష్యత్తులో రైతులకు స్థిర ఆదాయ వనరులుగా నిలుస్తాయని, రైతులకు గుంట తవ్వకం, మొక్కల సరఫరా, ఎరువుల కోసం, ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్నదని తెలిపారు, గ్రామ అభివృద్ధిలో రైతుల పాత్రను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమము యొక్క ప్రధాన లక్ష్యము అని వారు స్పష్టం చేశారు.



# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**

రామగిరి మేజర్ న్యూస్: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుంది అని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. మంగళవారం రామగిరి మండలంలోని ఎమ్మెల్యే స్వగ్రామం వెంకటాపురంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కి ట్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పరందామయాదవ్ , పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ అవార్డు అందుకున్న డిజైనర్ నాగరాజు

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణానికి చెందిన డిజైనర్ నాగరాజుకు డిజైన్ డెవలెప్మెంట్లో జాతీయ అవార్డు వరించింది. చేనేత, డిజైన్ డెవలెప్మెం ట్, మార్కెటింగ్లో న్యూడిల్లీ హ్యాండ్లూమ్ డెవలెప్మెంట్ కమిషనర్ ఈనెల 7వ తేదీ జాతీయ అవార్డులను ప్రకటించినట్టు డిజైనర్ నాగరాజు తెలిపారు. దేశవ్యాప్తం గా 19 అవార్డులను ప్రకటించగా మన ఆంధ్రప్రదేశకు 3 అవార్డులు వరిం చాయన్నారు.గతంలో రాష్ట్రస్థాయి అవార్డులను ఎన్నో అందుకుని గవర్నర్, రాష్ట్రపతి ప్రశంసలు అందుకున్నానన్నారు. ఈ జాతీయ అవార్డును ఆగస్టు 7వ తేదీన న్యూడిల్లీలో రాష్ట్రపతిచేతులమీదుగా అందుకోనున్నట్టుడిజైనర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# 4వ వార్డులో “సుపరిపాలనలో తొలి అడుగు”

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని 242 బూత్ పరిధి లోని 4వ వార్డు బూత్ కన్వీనర్ షేక్ అజ్మతుల్లా వార్డులో గల వారపు సంత ఏరియా నందు సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది పాలన పై ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉన్న, పథకాలు రాకున్నా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, వార్డు సభ్యులు నాగరాజు, శ్రీనివాసులు, అమానుల్లా, వేణు, జయరామ్, మహేంద్ర, రామాంజనేయులు, మామిడి కాయల హరి, శంకర్, త్యాగరాజు, కలీమ్, త్యాగరాజు, మహేంద్ర, శ్రీనివాస సింగ్, నాగమణి, ఉస్మాన్ ఖాన్, నూర్ మొహమ్మద్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అప్పు అడిగినందుకు హత్య చేసిన నిందితుడు అరెస్ట్

**- డిఎస్పి హేమంత్ కుమార్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గీతా నగర్ కు చెందిన రమాదేవి వద్ద పదివేల రూపాయలను ఇదే పట్టణానికి చెందిన యలమల రాజశేఖర్ (చాకలి శేఖర్) అప్పు తీసుకున్నాడు. అవమానంగా భావించిన రాజశేఖర్, రమాదేవిని నిర్దాక్షిణ్యంగా హత్య చేసే ప్రయత్నం చేశాడు. చివరకు చికిత్స పొందుతూ రమాదేవి మృతి చెందింది. ఈ సందర్భంగా డిఎస్పి హేమంత్ కుమార్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం రాజశేఖర్ అప్పు తీసుకోవడంతో రమాదేవి పదేపదే అప్పు విషయాన్ని అడిగినా కూడా ఇవ్వలేదు అని, ఇందులో భాగంగా జూన్ 29వ తేదీన సాయంత్రం ముద్దాయి రాజశేఖర్ అవమానంగా భావించి, రమాదేవి ఇంటిలోకి వెళ్లి, డబ్బు అడుగుతావా అని తెలుపుతూ చెంపలకు కొట్టి, అరవకుండా నోరు మూసి పెట్టి రెండు చేతులతో క్రిందకు దెబ్బగా రమాదేవి కింద పడిపోగానే, అక్కడే ఉన్న టెంకాయ తాడు తీసుకొని రమాదేవి గొంతుకు గట్టిగా తాడుతో బిగించడం జరిగిందన్నారు. తదుపరి రాజశేఖర్ పదారీగాగా రమాదేవి ప్రాణాలతో బయటపడి ఆ రోజే ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది, మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల నాలుగవ తేదీన అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందింది అని తెలిపారు. అనంతరం ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం సిఐ నాగేంద్ర ప్రసాద్, సిబ్బంది శివకుమార్, నాగాంజనేయులు, రాజప్ప, షాకీర్, బయన్న, సుధీర్ కుమార్, రాజన్న సహాయముతో అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసును త్వరితగతంగా ఛేదించడంతో డిఎస్పి సిఐను, సిబ్బందిని అభినందించారు.



## మస్తాన్ వలీ ఉరుసు.. పీరు ఊరేగింపు



తలుపుల, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కోటలోని పీర్ల చావిడి మస్తాన్ ఉరుసు పీరు కొలువు తీర్చి.. ఊరేగింపు నిర్వహించారు.కోట నుంచి పూలు బజార్ మీదుగా స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న వేప చెట్టు వద్దకు చేరుకొని అనంతరం పీరును తయారు చేసిన ముజావర్ మదర్ సాబ్ సమాధి వద్ద చక్కెర చదివింపులు చేశారు. అనంతరం పురవీధుల్లో ఊరేగిస్తారు. నేటి రాత్రికి పీరు ను కొలువు తీర్చి భక్తాదులు చక్కెర చదివింపులు చేయించారు.రాత్రి యువత వివిధ వేషధారణలతో గుండంతొక్కడం విశేషం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నరసింహుడు, పోలీస్ బందోబస్తు చేపట్టారు.

## తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ పంచాయతీ బడవాండ్లపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కదిరి సహాయ వ్యవసాయ సంచాలకులు సనావుల్లా ముఖ్య అతిథి హాజరై రైతులు కు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. వేరుశనగ లో బెట్టను తట్టుకునే పంటను సాగు చేసుకోవాలన్నారు. అదే విధంగా గ్రామంలో ఉండే కౌలు రైతులు తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం అందించే కౌలు కార్డులను ఆయా గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్లను సంప్రదించి సంబంధించిన విషయాలను తెలుసుకొని, కౌలు కార్డులు పొందవచ్చన్నారు. కౌలు కార్డు ఉండడం వలన భవిష్యత్తులో బ్యాంకు నందు రుణ సదుపాయము ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలు పొందవచ్చు అన్నారు. వ్యవసాయ అధికారి వి. అబ్దుల్ హక్ మాట్లాడుతూ ఇప్పటివరకు 39 సి సి ఆర్ కార్డులు, టార్గెట్ ఇవ్వగా 25 కార్డులు పూర్తి అయ్యాయి. మిగిలిన వాటి కోసం రైతులు దరఖాస్తు చేసుకున్న వెంటనే పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి వారికి పంపిణీ చేస్తాము అని తెలియజేశారు రైతు లు అన్నదాత సుఖీభవ వెబ్సైట్ నందు తమ అర్హతను తెలుసుకోవచ్చు అన్నారు. ఒకవేళ అనర్హత ఉంటే సమీప రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులకు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆశయ సాధన కోసం కృషి

**- మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**



నల్లమాడ, మేజర్ న్యూస్ : స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ మహానేత జన్మదిన వేడుకలను వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసి ఎన్నో సంక్షేమ పథకాలు సృష్టించి వారి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేసిన కృషీవలుడు అని పేర్కొన్నారు. ఆయన బాటలోనే మాజీ ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి ముందు కు సాగి ఆయన ఆశయ సాధనల కోసం నిరంతరం కృషి చేస్తున్న గొప్ప నాయ కుడిగా ఉన్నారన్నారు. అధికార పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోరకులు రమణ, మండల కన్వీనర్ చిట్టి బాల ఆదినారాయణ రెడ్డి, నాయకులు నాగరాజు నాయుడు, బి. నాగరాజు, రమేష్ నాయక్, కుల్లాయి నాయక్, శంకర, లక్ష్మీనారాయణ, బాలాజీ నాయుడు, ఆదినారాయణ, మాజీ సర్పంచ్ ఎన్. హెచ్. బాషా, సర్పంచ్ బొజ్జ నాయక్, కుళ్లాయప్ప, లింగమూర్తి, రవీంద్ర, గోవింద్ రెడ్డి, బొట్టు రమణ నాయక్, రాజేంద్ర నాయక్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు మంగళవారం వైస్సార్సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వైసీపీ సమన్వ యకర్త బి ఎస్ మక్బూల్, రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులు రెడ్డి, ఇతర నాయకులు పట్టణంలోని మున్సి పల్ కార్యాలయం వద్దనున్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి పార్టీ నాయకులు నివాళుల ర్పించారు. అనంతరం వైఎస్ఆర్ ఐదేళ్ల పాలన కాలంలో రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని నాయకులు వివరించారు. సందర్భంగా అని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపి మళ్లీ పూర్వ అభివృద్ధి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, వైసిపి లీగల్ సెల్ నాయకులు లింగాల లోకేశ్వర్ రెడ్డి , ప్రణీత్ కుమార్ రెడ్డి, కేవెస్ షబ్బీర్, రాంప్రసాద్, సమీర్ ఖాన్ మండలాల కన్వీనర్లు, నాయకులు, ఉన్నారు.

# ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి క్షమాపణ చెప్పాలి

**- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**



కదిరి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రశాంతి రెడ్డి, మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, వైసీపీ పార్టీ క్షమాపణ చెప్పాలని, మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ జగన్మో హన్ రెడ్డి ముగ్గురు మహిళలను (అమ్మ విజయలక్ష్మి, చెల్లెలు షర్మిల,సునీత) వంచించి.. జగన్ తన రాజకీయ సమాధి కట్టుకున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. వైసీపీ నాయకులు అమరావతి రాజధాని మహిళలను వేశ్య రాజధాని అంటూ మాట్లాడారని, తెలుగు తల్లిని అవమానించారని మండిపడ్డారు. ఆస్తి కోసం జగన్మోహన్ రెడ్డి తల్లి, చెల్లిని మోసం చేశారని, అధికారం కోసం సొంత బాబాయిని హత్య చేయించారని, సునీత న్యాయం కోసం తిరుగుతోందని, ఇటు వంటి వ్యక్తి నాయకత్వంలో పనిచేస్తే నాయకులు సంస్కారహీనులే అవుతారని ప్రజలు గమనించాలని తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూసింది, రాజకీయ లబ్ధి పొందాలని చేసింది వైయస్సార్ అని అంటూ విమర్శించారు. మహిళల్లో కించపరచడం, మోసం చేయడం, రాజకీయ లబ్ధి కోసం కులాల, మధ్య చిచ్చు పెట్టడం, అబద్దాలను ప్రచారం చేయడానికి సిగ్గుచే టని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దేవి రెడ్డి ప్రశాంతి రెడ్డి పట్ల చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని, ఈ రకమైన ధోరణిని విడనాడాలని, ఈ రకమైన పద్ధతులు మంచిది కాదన్నారు. సమావేశంలో టిడిపి పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

గుడిబండ మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద మాజీ జెడ్పిటిసి జిబి శివకుమార్, మండల కన్వీనర్ డీల్ యాంజారే గౌడ్ ఆధ్వర్యంలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత వారు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేకును కట్ చేసి అక్కడకు వచ్చిన నాయకులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి జిబి శివకుమార్ మాట్లాడుతూ, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పేద ప్రజల అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చి వారిని ఆదుకున్న వ్యక్తిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారన్నారు. అదేవిధంగా ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేసిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన తెలిపారు. దేశానికే 108 సేవలను పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అదేవిధంగా వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్ ల పంపిణీ, రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు కిలో రెండు రూపాయలు బియ్యం, విద్యార్థులకు



ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థులకు మధ్యాహ్న పథకం భోజనం వంటి అనేక సంక్షేమ పథకాలను అందజేసి నేటికీ పేద ప్రజల గుండెల్లో నిలిచిన మహనీయుడు దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలపల్లి సర్పంచ్ అశ్వత్, ముత్తుకూరు స్వామి, గుడుద్దహళ్లి నాగరాజు, కరేగౌడ రంగనాథ్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ తిప్పేస్వామి, యువ నాయకులు రాహుల్ గౌడ, నటరాజ్, గుడిబండ మాజీ ఎం డిఏం ఆపరేటర్ చంద్రప్ప, నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ ఫుట్ బాల్ పోటీలకు బ్లూ మూన్ విద్యార్థి ఎంపిక

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని అనంతపురం రోడ్డులో ఉన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి యన్. తనీష్ జిల్లా స్థాయిలో నిర్వహించిన ఫుట్బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా టీంకు సెలెక్ట్ అయ్యాడు. ఈనెల 12 13వ తేదీల్లో రాజమండ్రి లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థి తనీష్ పాల్గొంటున్నట్లు విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్ తెలియజేశారు. విద్యార్థులకు చదువు తోపాటు క్రీడల్లో కూడా ప్రాధాన్యతనిస్తూ వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు ప్రోత్సహించడమే తమ లక్ష్యమని పాఠశాల హెచ్ఎం సురేందర్ రెడ్డి, ఇంచార్జ్ మాధవరెడ్డి లు తెలిపారు. తనీష్ కు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి విజయవంతంగా గమ్యాన్ని చేరేలా ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులు రామానుజులను చైర్మన్ మంచి శివశంకర్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలో మంచి ప్రతిభను చూపి కదిరి పట్టణానికి, బ్లూ మూన్ విద్యా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థికి చైర్మన్ సూచించారు.



## రైతుల ఆదాయం పెంచేందుకు పండ్ల తోటల పెంపకం

**- నియోజకవర్గ వ్యాప్తంగా 200 ఎకరాలు సాగు లక్ష్యం**

**- మొక్కలు నాటే పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి**

తాడిపత్రి,మేజర్ న్యూస్ :: రైతుల ఆదాయం పెంచేందుకు మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పండ్ల తోటల పెంపకం చాలా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా రైతు పొలంలో మొక్కలు నాటే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి నిధులతో పేద రైతుల పొలాల్లో లక్ష ఎకరాల్లో ఉద్యానవన పంటలు సాగు చేయాలని సంకల్పించింది. పండ్ల తోటల సాగు తక్కువ పెట్టుబడి తో రైతులు అధిక లాభాలు పొందవచ్చు అన్నారు.అలాగే తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా 200 వందల ఎకరాలు పనుల తోటల సాగు చేయడం లక్ష్యంగా తీసుకున్నామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫజల్ బాషా, ఏపీడి పుల్లారెడ్డి, ఏపీవో చంద్రకళ,డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీం భాష, సచివాల సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి : ఎమ్మెల్యే కందికుంట

## – పిల్లలను బాగా చదివించండి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే సూచన

**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :**ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సూపర్ సిక్స్ హామీలు ప్రకటించి.. అధికారం చేపట్టిన తర్వాత ఒక్కో పథకాన్ని అమలు చేసుకుంటూ రావడం జరుగుతుందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలియజేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు కదిరి రూరల్ మండలంలోని కొండమ నాయుని పల్లి గ్రామంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ గ్రామం లోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకోవడంతో పాటు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను ప్రశ్నించడం జరిగింది.



ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం మాకు అందుతోందని, సంతోషంగా ఉన్నామని ప్రజలు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తో పేర్కొన్నారు. ముఖ్యంగా ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమ్మకు వందనం పేరుతో ప్రతి తల్లి ఖాతాలో ఒక్కో విద్యార్థికి రూ.13 వేలు చొప్పున జమ చేయడం జరిగింది. ఈ పథకం సంబంధించి పిల్లల చదువుపై ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తల్లిదండ్రులతో ఆరా తీయగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు తమ ఖాతాల్లో నగదు జమ చేయడం ద్వారా నే తమ పిల్లలను నేడు పాఠశాలలో చేర్పించి వారిని చదివించు కుంటున్నామని తల్లిదండ్రులు సంతోషంగా ఎమ్మెల్యే తో పేర్కొనడం జరిగింది. మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని.. ఉన్నత చదువులు చదివించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో భాగంగా స్థానికంగా కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కారానికి చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ తో అస్వస్థకు గురైన పలు కుటుంబాలు

## – ఆసుపత్రిలో పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురైన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను మంగళవారం మండల కేంద్రంలోని చెరువు ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రి నందు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరామర్శించారు. మండలం లోని ఆకుతోటపల్లి కి చెందిన ఓ పండుగ కార్యక్రమంలో ఆహారం తిని ఫుడ్ పాయిజన్ కావడంతో అస్వస్థతకు గురయ్యారు గ్రామానికి చెందిన 15 మంది ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురై ఓడి చెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్య చికిత్సలు పొందుతున్న మన కుటుంబాలను మంగళవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరామర్శించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అక్కడున్న వైద్య అధికారి భాను ప్రకాష్ కు సూచించారు. అస్వస్థతకు గురైన వారిని స్వయంగా పలకరించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే వారి భుజం తట్టారు. ఏ అవసరం వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని స్థానిక వైద్యాధికారికి ఎమ్మెల్యే సూచించారు. వారికి మెరుగైన వైద్యం అందించి వారు కోరుకున్నతర్వాతే ఇంటికి పంపించాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు. అస్వస్థకు గురై ఆందోళన చెందుతున్న వారిని ఎమ్మెల్యే పలకరించి



భయపడవద్దని మీకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం శిథిలావస్థకు చేరుకున్న ఆసుపత్రి భవనాలను ఎమ్మెల్యే పరిశీలించారు. తక్షణం నూతన భవన నిర్మాణానికి సంబంధించి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నూతన భవనం మంజూరు తో పాటు ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, సామకోటి ఆదినారాయణ, అంజనప్ప ,నిజాంవలి, అరిఫ్,కంచె సురేష్ ,కొత్త సుధాకర్ రెడ్డి ,షాను , జౌలీ బాబా, అంజి , సోము, , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుండీల ఆదాయం లెక్కింపు

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని ప్రసిద్ధి చెందిన భక్తరపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి అదేవిధంగా జిల్లేడు గుంట ఆంజనేయస్వామి దేవస్థానాలలోని మంగళవారం ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా భక్తరపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని హుండీలో 12,08,420 ఆదాయం, అదేవిధంగా జిల్లా గుంట ఆంజనేయస్వామి దేవస్థానం హుండీ ఆదాయం 8,54,390 రూపాయల ఆదాయం వచ్చిందని దేవస్థానాల కార్య నిర్వహణ అధికారి బి నరసింహరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుండీ లెక్కింపు పర్యవేక్షకుడిగా రాజేష్ బాబు, కార్యనిర్వహణాధికారి బి. నరసింహ రాజు, గ్రామస్థులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి కట్టడిలో భాగంగా అనుమానితుల ఇళ్లల్లో విస్తృత తనిఖీలు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో ఈరోజు అనంత పురం నగరం లో గంజాయి కట్టడిలో భాగంగా అర్బన్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాస రావు, త్రీటౌన్ , ఫోర్త్ టౌన్ సి.ఐ లు శాంతిలాల్ , జగదీష్ ల ఆధ్వర్యంలో అనుమానితుల ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. స్థానిక రంగస్వామినగర్, రుద్రంపేట, డీమార్ట్ వెనుకల ప్రాంతం, తదితర చోట్ల గంజాయిపై నిఘా వేశారు. గంజాయి అమ్మినా, కొనుగోలు చేసినా, అక్రమ రవాణాలకు పాల్పడినా చర్యలు తప్పవని సూచించారు. గంజాయి నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గంజాయి రహిత అనంతపురమే ధ్యేయంగా నిఘా , తనిఖీలు చేపడుతున్నామన్నారు. చట్టాలు కఠినంగా ఉన్నాయని... గంజాయి జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి, తదితర మత్తు పదార్థాల జోలికెళితే ఆరోగ్యం నాశనమే కాకుండా కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని సూచించారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు



# సౌత్ జోన్ కాన్ఫరెన్స్‌లో అదరగొట్టిన అనస్తీసియా పీజీలు

## – అనంత వైద్య కళాశాల అనస్తీసియా పీజీ లకు సౌత్ జోన్ లో నాలుగు పథకాలు

అనంతపురం, మేజర్ న్యూస్ : ఈనెల 4,5,6 తేదీలలో విశాఖపట్నంలో జరిగిన దక్షిణ భారత దేశ రాష్ట్రాల అనస్థీషియా సదస్సులో అనంత వైద్య కళాశాల అనస్థీషియా డిపార్ట్మెంట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు నాలుగు పథకాలను సాధించడం కళాశాలకు గర్వకారణం అని ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా తెలిపారు. డాక్టర్ గౌతమికి ఫ్రీ పేపర్ విభాగంలో, డాక్టర్ పూజ మరియు డాక్టర్ సుదీర్ లకు క్విజ్ పోటీలలో, డాక్టర్ శ్రీధర్ కు రీల్స్ విభాగంలో సౌత్ జోన్ అవార్డులు లభించాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులను అన్ని విధాల తీర్చిదిద్దిన ఆ విభాగపు ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ నవీన్ కుమార్, ప్రొఫెసర్ డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ జగదీశాచార్యులు, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ గంగాధర్, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ షెలియా డైనీ లను, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ స్ఫూర్తితో మరిన్ని విభాగాల వారు అనంత కళాశాలకు మరిన్ని అవార్డులు తీసుకురావాలని తెలిపారు.

## ప్రజలకిచ్చిన ఇంటి స్థలాలతో
# రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు

-కచ్చితంగా దీన్ని అడ్డుకుంటాం.. అర్హులకు న్యాయం చేస్తాం
-సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్



**ధర్మవరం మేజర్ న్యూస్**: ఇళ్లు లేని నిరుపేదలకు ఇచ్చిన స్థలాలతో కొందరు వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన ధర్మవరంలోని పలు కాలనీల్లో పర్యటించారు. ధర్మవరం పట్టణంలోని 21, 22వ వార్డుల్లో ఆయన పర్యటించారు. ఎల్పీ సర్కిల్ లోని అన్న క్యాంటీన్ వద్ద నుంచి సిద్దయ్యగుట్ట, సాయి నగర్ లలో ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి స్థలాల్లో చాలామంది అనర్హులకు దక్కాయని కొందరు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో పేదల ఇంటి స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారు. దీనిపై శ్రీరామ్ మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన స్థలాలతో ఇలా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం సరైంది కాదన్నారు. దీనిని వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించే ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. తాము ఏడాది పాలన గురించి ప్రజలకు వివరించడమే కాకుండా.. వారిని నేరుగా కలుసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా వచ్చిందని అన్నారు. ప్రజలు చెప్పిన సమస్యలు కూడా పరిష్కరించేలా చూస్తున్నామని శ్రీరామ్ స్పష్టం చేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, పరిసే సుధాకర్, సంద రాఘవ, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, కొత్తపేట ఆది, రేనాటి శీనా, వర్డు ఇన్చార్జి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న నేస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలి

- కనుమరుగవుతున్న చేనేత పరిశ్రమను కాపాడండి
-ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ



**ధర్మవరం మేజర్ న్యూస్:** చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకాన్ని వెంటనే అమలుపరిచి కనుమరుగవుతున్న చేనేత పరిశ్రమను ఆదుకోవాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని కేశవ నగర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ తో పాటు జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి ఉపాధ్యక్షులు చెన్నంపల్లి శ్రీనివాసులు, విజయభాస్కర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన సత్యసాయి జిల్లాకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సత్య సాయి జిల్లాలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అలాగే ఎలక్షన్ల ముందర చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను ఆయనకు గుర్తు చేసారు . కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా కూడా చేనేత కార్మికులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. 200 యూనిట్ల జీవో అమలు చేసి నాలుగు నెలలు కావస్తున్న ఆ పథకం పూర్తిస్థాయిలో అమలు కాలేదు అలాగే ధర్మవరం ఎమ్మెల్యే మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇక్కడి చేనేత కార్మికుల ఓట్లతో గెలిచిన మంత్రి కూడా చేనేత పరిశ్రమ గురించి కానీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి కానీ పట్టించుకున్న పాపాన పోలేదు ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని చేనేత పరిశ్రమను కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసులు, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# నేరమెట్ల ప్రజల దాహార్తిని తీర్చాలని నిరసన

- ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యంతో తాగునీటి ఇబ్బందులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : నేరమెట్ల గ్రామ ప్రజల తాగునీటి దాహార్తిని తీర్చడంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, తమకు తక్షణమే తాగునీరు సరఫరా చేయాలని గ్రామ మహిళలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని మల్లాపురం రహదారి వద్ద ఉన్న సుమారు 50 నివాస గృహాలకు తాగునీరు సరఫరా కావడం లేదని వాపోయారు. గతంలో తాగునీటి సరఫరా కోసం పైపులైను వేశారని, వాటి వెంబడి నీటి సరఫరా స్తంభించడంతో నీటి సరఫరాను ఆపేసినట్లు తెలిపారు. చెరువు వద్ద, సచివాలయం దగ్గర మోటార్లు అందుబాటులో ఉన్నాయని, వాటి ద్వారా తాగునీటిని సరపరా చేయాలన్నారు. ఇక్కడ జీవనం కొనసాగిస్తున్న 50 నివాస గృహాల మహిళలు గ్రామంలో అందుబాటులో ఉన్న నీటితో కాలం వెలగదిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని స్థానిక ప్రజాప్రతినిధులు తాగునీటి సమస్య పరిష్కరించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. తాగునీటి సరఫరా లో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిని వీడి తక్షణమే గ్రామంలో తాగునీటి ఇబ్బందులు తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం అధ్యక్షులు రంగారెడ్డి, కౌలు రైతు సంఘం నాయకులు పెద్ద ముష్టూర్ వెంకటేశులు వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి, ఈశ్వరమ్మ, వసంతమ్మ, వెన్నెలమ్మ, సావిత్రి, వరలక్ష్మి నారాయణమ్మ, సునీతమ్మ తదితర మహిళలు పాల్గొన్నారు.

# భాజపా జాతీయ కౌన్సిలర్ సభ్యులుగా అంకాల రెడ్డి నియామకం

సన్మానించిన యాడికి భాజపా నాయకులు



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల బిజెపి పార్టీ నాయకులు, మండల మాజీ అధ్యక్షుడు చింతా చౌడయ్య, ఉపాధ్యక్షులు కంబగిరి రాముడు, కిషన్ మోర్చా అధ్యక్షుడు తిరంపురం జగదీష్ కుమార్, తాడపత్రి అసెంబ్లీ కన్వీనర్ రంగనాథ్ రెడ్డి, తాడిపత్రి అసెంబ్లీ కో కన్వీనర్ పొట్టే గంగాధర్ మాట్లాడుతూ రాజకీయ గురువు అంకాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ కి చేసిన సేవలకు గాను బీజేపీ పార్టీ జాతీయ కౌన్సిలర్ సభ్యులుగా నియమించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**రామగిరి మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని మంగళవారం రామగిరి మండల కేంద్రంలో ఉన్న మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మీనిగ నాగరాజు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐఐటీ రూర్కీలో శిక్షణ పొందిన కెహెచ్ ప్రభుత్వడిగ్రీకళాశాల అధ్యాపకులు





**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ గోపాల్ నాయక్, పావనిలు యుజీసీ-మాలవ్యమిషన్ బోధన శిక్షణ పొందినట్టు కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి తెలిపారు. కళాశాలకు చెందిన అద్యాపకులు గోపాల్ నాయక్, పావనిలు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉత్తరాఖండ్ లోని ఐఐటీ రూర్కీలో జరిగిన ఐదు రోజుల కార్యక్రమానికి హాజరై శిక్షణ పొందారన్నారు. ఈ శిక్షణ జూన్ 28వతేదీ నుంచి జూలై 2వతేదీ వరకు భవిష్యత్ నాయకత్వాన్ని పెంపొందించడంం అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇద్దరు అధ్యాపకులు మాత్రమే ఎంపికై శిక్షణ పూర్తీ చేసుకుని రావడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిష్యత్తులో నాయకత్వాన్ని పెంపొందించడంలో భాగంగా విద్య, ఉపాధి, వ్యాపార, వాణిజ్యరంగాల్లో యువత, విద్యార్థులకు ఎలా తీర్పదు ఇవ్వాలో వివిద అంశాల విషయ నిపుణులతో తరగతులు ఏర్పాటుచేయడం జరిగిం దన్నారు. దీంతో శిక్షణ పొందిన అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపల్, అద్యాపకులు అభినందించారు.

## పండ్ల మొక్కలు నాటండి.. పేదరికాన్ని పారద్రోలండి

-మొక్కల పెంపకం లో అవినీతిని ప్రోత్సహిస్తే శిక్ష తప్పదు
-నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క రైతు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల మొక్కల పెంపకాన్ని చేపట్టి ప్రతి రైతు పేదరికం నుంచి బయటికి రావాలని ధర్మవరం నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనలతో చింతలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డీడీఓ జనార్దన్ ఎంపీడీవో సాయి మనోహర్ ఎపిఓ సుధాకర్, టీఎ జనార్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ చౌదరి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో ఉపాధి హామీ ద్వారా పండ్ల మొక్కల పెంపకంలో అవినీతిని ప్రోత్సహించారని తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తామని అన్నారు ప్రతి రైతు కచ్చితంగా పండ్ల మొక్కల పెంపకాన్ని చేపట్టి హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఐదు ఎకరాలు లోపు ఉన్న ప్రతి రైతుకు మామిడి నేరేడు దానిమ్మ చీని అల్లు నేరేడు తదితర పంటలకు అవకాశం ఉందని కోరారు.

## వైయస్సార్ కు ఘన నివాళి



**రొద్దం, మేజర్ న్యూస్** : ఆరోగ్యశ్రీ ప్రధాత పేదవారి గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం వైఎస్ఆర్సిపి నాయకులు మండల కేంద్రంలోని దివంగనేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేసుకొని ఆయనను కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పద్మ అక్కులప్ప, ఎన్ నారాయణరెడ్డి, వై లక్ష్మీనారాయణ రెడ్డి, తిమ్మయ్య, వినయ్ రెడ్డి, నరసింహులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన మొహరం వేడుకలు

**జలధికి తరలివెళ్లిన పీర్లు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలో ఐదు రోజులుగా మొహరం వేడుకలు మంగళవారంతో ముగిసాయి. సోమవారం పీర్ల చావడిలో పెద్ద సరిగెత్తు కార్యక్రమంలో భాగంగా వన్నూరు స్వామి పీర్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం భక్తులు మొక్కుబడులతో మేళాలు తప్పెట్లతో బెల్లపు పానకాలు చక్కెర చదివింపులు చదివించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అగ్నిగుండంలో మొక్కుబడి ఉన్నవారు పెద్ద పెద్ద వృక్షాలు మొద్దులు అగ్నిగుండంలోకి వేసి మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారుజామున వన్నూరు స్వామి, పీర్ల స్వాములు అగ్నిగుండంలోకి ప్రవేశించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తెల్లవారుజామున వన్నూరు స్వామి పీర్లను దర్శించుకున్నారు. మంగళవారం సాయంత్రం వన్నూరు స్వామి దేవుడు, పీర్ల స్వాములను పురవీధుల గుండా మేళ తాళాలతో, తప్పెట్లతో ఊరేగింపుగా వెళుతూ, భక్తులు కోరిన కోరికలకు పరిష్కారాలు తెలుపుతూ జలిదికి తరలి వెళ్లారు. మొహరం పండుగ సందర్భంగా యువకులు తప్పెట్లతో సావు సేన్, దువ్ సేన్ అంటూ ఈలలు వేస్తూ చిందులు వేస్తూ ఉల్లాసంగా ఉత్సాహంగా (అలాయి) ఎగరడం జరిగింది. అనంతరం సాయంత్రం వన్నూరు స్వామి పీర్లు జలధికి తరలి వెళ్లడంతో వైభవంగా మొహరం వేడుకలు ముగిసాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సాగులో మెలుకువలు పాటిస్తే అధిక దిగుబడి సాధ్యమే

**-నింబగల్లు, రేణు మాకులపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఖరీఫ్ సాగులో భాగంగా రైతులు అవసరమైన మెళుకువలు పాటిస్తే అధిక దిగుబడి సాధ్యమేనని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మంగళవారం మండలంలోని నింబగల్లు, రేణుమాకులపల్లి గ్రామ పొలాల్లో ఏవో రామకృష్ణుడు రైతులతో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన గ్రామ రైతులు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిరపకు మద్దతు ధర కల్పించాలని, సూక్ష్మ పోషకాలైన జింక్, జిప్సం, బోరాను సబ్సిడీతో పంపిణీ చేయాలన్నారు. వేరుశనగ, కంది, ఆముదం, మిరప, పత్తి పంటలను ఆశించే శనగ పచ్చ పురుగు, లద్దే పురుగు, దాసరి పురుగు, ఎర్ర గొంగళి పురుగు నివారణకు పచ్చిమిర్చి, వెల్లుల్లి ద్రావణం వినియోగిస్తే పురుగు నివారణకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఏవో తెలిపారు. ద్రావణం తయారు చేసే విధానాన్ని వివరించారు. పచ్చిమిరపకాయలు మూడు కేజీలు, వెల్లుల్లి 1/2 కిలో కిరోసిన్ 250 మిల్లీలీటర్లు, కుంకుడు కాయలు 500 గ్రాములు ద్రావణం తయారీకి అవసరమని సూచించారు. మూడు కిలోల పచ్చిమిరపకాయలను మెత్తగా నూరి దానిని 10 లీటర్ల నీటిలో కలిపి రాత్రంతా బాగా నానబెట్టాలని, అరకిలో వెల్లుల్లిపాయలను పొట్టు తీసి వాటిని బాగా నూరి 250 మిల్లీ లీటర్ల కిరోసిన్ లో ఒక రాత్రంతా నానబెట్టి, మరుసటి రోజు పచ్చిమిర్చి ద్రావణాన్ని ఒక పల్చని గుడ్డలో వడ ఫోయాలని, అదేవిధంగా వెల్లుల్లి ద్రావణాన్ని కూడా గుడ్డతో వడ ఫోయాలని చెప్పారు. అనంతరం మిరప ద్రావణం, వెల్లుల్లి ద్రావణం, కుంకుడు కాయల రసం ఈ మూడింటిని బాగా కలిపి మిశ్రమంగా తయారు చేయాలని తెలిపారు. తయారైన ద్రావణం సుమారు 10 లీటర్ల వరకు ఉంటుందని, అందులో ఆరు లీటర్ల ద్రావణాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరాకు సాయంత్రం పూట పిచికారి చేయాలని అవగాహన కల్పించారు. ఇన్సూరెన్స్ ప్రతినిధి శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వాతావరణం భీమా కింద రైతులు పత్తి ఎకరాకు రూ.1140లు చెల్లిస్తే రూ.38,000లు, వేరుశనగకు రూ.640లు చెల్లిస్తే ఎకరాకు రూ.32,000 వేల బీమా వర్తింప చేస్తామని చెప్పారు. రైతులు సంబంధిత బీమాను కామన్ సర్వీస్ సెంటర్, మీసేవ కేంద్రాల్లో ఈ జూలై 15వ తేదీ లోపు చెల్లించాలని, పంట నమోదు ధ్రువీకరణ పత్రం, పట్టాదారు పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ కార్డు తీసుకొని నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ హేమ, వి ఏ ఏ అక్షిత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

### దంచెర్ల, పాతకొత్తచెరువు గ్రామాలలో "పొలం పిలుస్తోంది"



గుంతకల్లు అర్బన్ , మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలంలోని దంచెర్ల మరియు పాతకొత్తచెరువు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి లీనా వసుంధర ఆద్వర్యంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఉరవకొండ సత్యనారాయణ ఏడిఏ సాంకేతిక పరిజ్ఞానం గురించి మరియు మేలైన యాజమాన్య పద్ధతుల గురించి మరియు వ్యవసాయ శాఖలో అమలు అవుతున్న పథకాల గురించి వివరించడం జరిగింది. ముఖ్యంగా వేరుశనగలో విత్తన శుద్ధి చేసుకోవడం గురించి మరియు 40 రోజుల తరువాత కలుపు తీసుకొని 200 కిలోల జిప్సం ఒక ఎకరానికి వేసుకోవాలని రైతులకు సూచించడం జంగింది. తక్కువ పెట్టుబడితో రైతుకు ఆదాయం అందించే కొత్తరకం ఆముదం రకం ఐ సి హెచ్ – 5 ను రైతులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దంచెర్ల, మరియు పాతక్షేత్ర చెరువు గ్రామాల వి ఏ ఏ అఖిల్ బ్రహ్మ, వి హెచ్ ఏ గౌసియా, దంచర్ల, పాతకొత్త చెరువు గ్రామ రైతులు రవీంద్ర, సుగంధర్ రెడ్డి, రాజారెడ్డి, రామచంద్ర రెడ్డి, రామాంజినా రెడ్డి, దలవాయి రామాంజి, విఆర్ఓ మల్లికార్జున, విహెచ్ ఎ విజయ్ కుమార్, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెని ప్రతినిధులు నవీన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### మాల్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**కనేకల్లు మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల పరిధిలోని మాల్యం గ్రామమునందు వ్యవసాయ అధికారి జగదీష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో పంటలకు తెగులు గురించి నివారించడానికి తీసుకువల్సిన జాగ్రత్తలు సూచనలను క్షుణ్ణంగా వివరించారు. రైతులు విత్తనం వేసే ముందే విత్తనాన్ని శుద్ధి చేసుకుని విత్తినప్పుడు మొక్క ఆరోగ్యంగా పుడుతుంది ఎదుగుదల త్వరగా వస్తుంది దిగుబడి వచ్చేదానికి ఆస్కారం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు శరభన్న గౌడ, వన్నూరు స్వామి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ సమీపము నందు, మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముమ్మిడివరప చిన్న సుబ్బరావు మాదిగ, మంద కృష్ణ మాదిగ, యాడికి వారి యర్స్ టీం ఆధ్వర్యంలో 31వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం 61వ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో అంటరానితనంతో ఊరి చివరన కులం పేరు చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో బతుకుతున్న రోజుల్లో కులం పేరుని పేరు చివరన మాదిగ అని పెట్టుకుని మాదిగ జాతికి ఆత్మ గౌరవాన్ని తెచ్చిపెట్టి రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా పంచిన యోధుడు మందకృష్ణ అని అన్నారు. . ఈ కార్యక్రమంలో వెంగల శ్రీనివాసులు, పాత కుంట్ల బాలు జానకి రాముడు, మేకల మురళి, చిరంజీవి, దారుల మహేంద్ర, శివ, నరసింహులు, సూర్యుడు, రామాంజనేయులు, కుళ్లాయప్ప, గాంధీ, వెంకటరాముడు, దార్ల వెంకటేష్, దారుల వెంకట రమణయ్య, పందు శ్రీరాములు, చిన్న రాముడు, కంబగిరి రవికుమార్, పుల్లయ్య, కొత్త రాయుడు పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట జాయింట్ సెక్రెటరీగా ఉషారాణి నియామకం



కనేకల్లు, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా మాజీ రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ వైసీపీ సీనియర్ నాయకుడు ఏ వన్ కాంట్రాక్టర్ జయరాం రెడ్డి సతీమణి కన్నారి సుధారాణిని నియమించినట్లు ఆమె తెలిపారు. కనేకల్ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు స్టేట్ జాయింట్ సెక్రెటరీ గా నియమితులైన సందర్భంగా సొల్లాపురం రచ్చ మర్రిఆదిగానపల్లి బ్రహ్మసముద్రం మాల్యంగ్రామాలకు చెందినటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరు మంగళవారం స్టేట్ జాయింట్ సెక్రెటరీగా నియమితులైన సందర్భంగా కలే కుర్తి ఉషా రాణి ని సన్మానించారు. ఈ సందర్భంగా వైసీపీ నూతన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కన్నారి ఉషారాణి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పజెప్పినందుకు నా సాయశక్తుల వైసిపి పార్టీకి కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశల కృషి చేస్తామన్నారు వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం తోడ్పాటు

**పెద్దముష్టూరు పొలంలో మునగ మొక్కల పెంపకానికి శ్రీకారం**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం పండ్ల మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని, రైతులు ప్రభుత్వం అందించే తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రవి ప్రసాద్, ఉపాధి ఏపీవో జి సుజాత తెలిపారు. మంగళవారం మండలంలోని పెద్ద ముష్టూర్ గ్రామ పొలంలో మునగ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టగా తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, మండల కార్యదర్శి జంగడి గోవిందు, మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, నాయకులు చంద్రబోస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా ఎంపికైన గ్రామ రైతు గుండ్రాయప్ప 1ఎకరా పొలంలో వారు మునగ మొక్కలు నాటి నీరు పోశారు. పొలంలో 226 మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే అనతి కాలంలోనే దిగుబడి వస్తుందని అధికారులు తెలిపారు. అదేవిధంగా వెలిగొండ గ్రామంలో ఎంపికైన రైతులు బోయ బలరాముడు, మేటి, సరోజమ్మ అర ఎకరా( ఒక్కొక్కరిది) పొలంలో డ్రాగన్ పండ్ల మొక్కల పెంపకాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవిప్రసాద్, ఉపాధి ఏపీవో జి. సుజాత మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతులు పండ్ల తోటల పెంచుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో శంకర్, గ్రామ రైతులు మాధవ సాయి, రామకృష్ణ, పులేంద్ర, బోయ నాగరాజు, సురేంద్ర, టిపి రవికుమార్, ఈసీ ఆదినారాయణ, విజయ్ కుమార్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రజలకు అవగాహన





**వెలిగొండ గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ యువజన కార్యక్రమం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రజలు పారిశుద్ధ్యం నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని కేంద్ర బృందం సభ్యులు డిఆర్పి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో రవి ప్రసాద్, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్ తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ యోజన ఆధ్వర్యంలో డి ఆర్ పి లక్ష్మీనారాయణ అధికారులతో కలిసి మంగళవారం వెలిగొండ గ్రామంలో పర్యటించారు. ఇందులో భాగంగా గ్రామ పారిశుధ్యం, మురుగునీటి నిర్వహణను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సంపద సృష్టి కేంద్రం నిర్వహణ, ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రం, దేవాలయాల్లో మరుగుదొడ్ల వినియోగంపై ప్రత్యేక సర్వే చేపట్టారు. తడి చెత్త, పొడి చెత్తను పోగుచేసి దాన్ని సంపద సృష్టి కేంద్రానికి తరలించి వర్మీ కంపోస్ట్ తయారు చేసి పంచాయతీ ఆదాయాన్ని పెంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు, వంశీ కి సూచించారు. అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. బహిరంగ మలవిసర్జన అమానవీయమని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరాంజనేయులు, హెచ్ఎం. సురేఖ భాయ్, ఉపాధ్యాయులు కృష్ణ, ఓబన్న, సచివాలయ సిబ్బంది డి ఏ విజయ్ కుమార్, ఈ ఏ పవన్ కుమార్, మహిళా పోలీస్ వనమ్మ, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ జయప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేపట్టి స్వయంగా ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొని ఆనాడు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ అయితేనేమి 108 సేవలు అయితేనేమి ఇలా ఎన్నో బహుత్తరమైన పథకాలను ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో ఈనాడు కూడా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి బతికే ఉన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి, లోకేష్ రెడ్డి, ఆ సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, ఆర్కే బద్రీనాథ్, రచ్చ మర్రి, హళ్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ మానస పుత్రిక ఆరోగ్య శ్రీ, 108 పథకాలు

**- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి**
**- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో 108, 104 సిబ్బందికి దుస్తులు పంపిణీ**







**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో 108, 104 సిబ్బందికి దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరై దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లిమాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలో మెదిలిన ఒక మహత్తరమైన కార్యక్రమమే ఆరోగ్యశ్రీ పథకం అన్నారు. పేదవాడు గుండె పదిలంగా ఉండడానికి, పేదవాళ్ల ఆర్థిక సామాజిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని పెద్ద పెద్ద జబ్బులు వస్తే ఆర్థికంగా చితికిపోతారని గుర్తించి ఒక డాక్టర్‌గా.. ఒక ముఖ్యమంత్రిగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. యావత్ దేశాన్ని ఒక్కసారి ఆలోచింపజేసిన వ్యక్తి వైయస్సార్ అన్నారు. ఆయన పెట్టిన 108, ఆరోగ్యశ్రీ సంస్థలలో పనిచేస్తున్న సిబ్బందికి మహానేత వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకొని దుస్తులు పంపిణీ చేయడం సంతోషకరమంటూ.. రమేష్ గౌడ్‌ను అభినందించారు.

**కుయ్.. కుయ్..అంటే, ఇప్పటికీ గుర్తొచ్చేది రాజన్న : రమేష్ గౌడ్**

ప్రమాదంలో గాయపడిన వారిని.. అత్యవసర వైద్యం అవసరమైన వారిని ఆసుపత్రులకు తరలించేలా 108 అంబులెన్స్ సర్వీస్‌ను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకొచ్చారన్నారు. ఎక్కడ 108 వాహనం కుయ్.. కుయ్.. అంటూ వెళ్లినా ప్రతి ఒక్కరికీ గుర్తొచ్చేది మహానేత రాజన్నే అని వైయస్సార్ రాష్ట్ర కార్యదర్శి బిసి టాస్క్ ఫోర్స్ సభ్యులు రమేష్ గౌడ్ కొనియాడారు. అదేవిధంగా పేదరికంతో ఏ ఒక్కరూ ఉన్నత చదువులకు దూరం కాకూడదనే ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని రూపకల్పన చేశారన్నారు. దీంతో లక్షలాది నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీతోపాటు ఆర్థిక ఇబ్బందులకు సతమతమవుతున్న అగ్రవర్ణ విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదివి దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తుడడం వైఎస్ఆర్ చలువేనన్నారు. కరవుకు నిలయమైన అనంతపురం ఉమ్మడి జిల్లాలోని రైతాంగానికి భరోసా కల్పిస్తూ.. హంద్రీనీవా కాలువ ద్వారా సాగు, తాగునీరు అందించిన ఘనత వైఎస్ఆర్‌దేనన్నారు. కష్టాల కడలిలో ఉన్న రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్ పథకాలతో బాసటగా నిలిచిన వ్యక్తి వైఎస్ఆర్ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య, రాష్ట్ర రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ మీసాల రంగన్న, నగర పార్టీ అధ్యక్షుడు చింతా సోమశేఖర్ రెడ్డి, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, ఎద్దుల అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాగాల నాయకులు కృష్ణవేణి, నాయకులు హిద్దు, నరేంద్ర, లబ్బే రాఘవ, బెస్త వెంకటేశ్‌తోపాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి

# వైయస్సార్ జన్మదిన వేడుకలు



**అమరాపురం మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 16వ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు మండల కేంద్రంలోని స్థానిక వైయస్సార్ కూడలి నందు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, సర్పంచ్ వాగేష్, మరియు మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు మరియు ఎంపీపీ ఈరన్న ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ 1949 జూలై 8న కడప జిల్లా పులివెందులలో జన్మించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడైన ఆయన, 2004–2009 మధ్య రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా సేవలందించారు. రాజకీయ జీవితాన్ని 1978లో పులివెందుల నుండి ఎమ్మెల్యేగా ప్రారంభించి, నాలుగు సార్లు ఎంపీగా, ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారన్నారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ 2004, 2009 ఎన్నికల్లో విజయం సాధించింది. ఆరోగ్య శ్రీ, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలతో పేదలు, రైతుల సంక్షేమానికి కృషి చేశారు. ఆయన హుందా వ్యక్తిత్వం, సామాన్యులతో సన్నిహిత సంబంధం, ధైర్యసాహసాలు ఆయనకు “వైఎస్ఆర్”గా జనాదరణ తెచ్చాయని గుర్తు చేసుకున్నారు. 2003లో 1500 కి.మీ. పాదయాత్ర ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు. అయితే, ఆయన పాలనపై అవినీతి ఆరోపణలు కూడా వచ్చాయి. 2009 సెప్టెంబర్ 2న హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణించన విషయం తెలుసుకున్న ఆంధ్ర రాష్ట్రం ఒక్కసారిగా ప్రాణనష్ట ఆస్తి నష్టంతో పూలుకు పోయింది. దీనితో ఆంధ్ర రాజకీయాల్లో శూన్యత ఏర్పడింది. ఆయన జయంతి సందర్భంగా సంక్షేమ కార్యక్రమాలు, జన సమీకరణలు జరుగుతాయని పునరుద్ఘాటించారు. జోహార్ వైయస్సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షుడు గొల్ల మారనపల్లి చిత్తన్న, వైస్ సర్పంచ్ వెంకటరమణప్ప, ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు మాజీ సర్పంచులు మండలంలోని వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు..

**ముఖ్యమంత్రి పర్యటనకు అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్ నిర్వహించిన జిల్లా ఎస్పీ వి.రత్న**



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర బాలికల ఉన్నత పాఠశాలల్లో ఈనెల 10న మెగా పేరెంట్స్, తల్లికి వందనం కార్యక్రమంలో పాల్గొన్నందుకు జిల్లాకు విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు. మంగళవారం ముందస్తు భద్రతపరంగా ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారులతో కలిసి అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజనింగ్ నిర్వహించారు. శ్రీ సత్యసాయి విమానాశ్రయం కాన్వాయ్ రూట్ ,,ప్రభుత్వ కళాశాల బాలుర, బాలికల, ప్రజా వేదిక , పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. అక్కడ తీసుకోవాల్సిన బందోబస్తు ఏర్పాట్ల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో బందోబస్తు పటిష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగరాదని, కార్యక్రమ నిర్వహణలో లోటుపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సెక్టార్లవారీగా పోలీసు అధికారులు నిర్వహించాల్సిన విధులపై దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి గారు వెళ్లే కాన్వాయ్ రోడ్డు మార్గం, పాల్గొనే కార్యక్రమాలలో నిర్వహించాల్సిన బందోబస్తు విధులు గురించి ఎస్పీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో జిల్లా తో పాటు, ఏ,ఎస్, ఎల్ అధికారులు డీఎస్పీలు విజయకుమార్, నర్సింగప్ప హేమంత్ కుమార్ ,శివన్నారాయణ స్వామి , శ్రీనివాసులు, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్, ఐ లు వలి,మహేష్, సిఐ లు, ఎస్సైలు పాల్గొన్నారు

# రైతుల ఖాతాల్లో త్వరలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో సుపరి పాలన
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తాం
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



నల్లమాడ, మేజర్ న్యూస్ : గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు కూటమి ప్రభుత్వం ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడత నిధులను రైతుల ఖాతాలో జమ చేస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతులకు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని నల్లమాడ మండలం మసకవంకపల్లి లో గ్రామంలో మంగళవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పాలన రాష్ట్రంలో కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్రాన్ని దశ దిశ మార్చే అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇవి పూర్తి అయితే ఆంధ్రప్రదేశ్ రూపు రేఖలు మారిపోయి దేశానికే ఒక రోల్ మోడల్ గా ఏపీ తయారవుతుందన్నారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గంలో అతి ప్రధానమైన 193 చెరువులకు, రెండు రిజర్వాయర్లకు కృష్ణా జిల్లాలో తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే తన కర్తవ్యం అన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను తాము పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మా అజెండా ప్రజల సమస్యల పరిష్కార మే మా ధ్యేయమన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రానికి ఎనలేని నష్టం జరిగిందని, దాన్ని పూడ్చు కుంటూ అభివృద్ధి దిశగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వివరించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు వృద్ధులు, వితంతువులు పింఛన్లు ఐదేళ్లగా రావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు . అలాగే తన భర్త వారం రోజుల నుంచి కనిపించలేదని మూలప్పగారి పల్లి కి చెందిన రాజమ్మ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. అక్కడే ఉన్న పోలీసులు పిలిపించి తక్షణం రాజమ్మ భర్త దేవరకొండ రమణ ఆచూకీ పై విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే పోలీసులకు ఆదేశించారు. అనంతరం ఇంటింటికి ఎమ్మెల్యే పర్యటించి ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను కరపత్రం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో నల్ల మాడ మండల టిడిపి నాయకులు మైలే శివశంకర్ దొన్నికోట కేశవరెడ్డి ,సలాం ఖాన్, ఎల్ఐసి నరసింహులు, గడ్డం రమణారెడ్డి ,బుట్టి నాగ భూషణం, నాయుడు మహేశ్వర్ రెడ్డి , సుబ్బరాయుడు ,విష్ణు ,పాపారాయుడు, మంజునాథ్ రెడ్డి, మణిమాల , మైలే రామచంద్ర , అరవింద్, మసవంకపల్లి పంచాయతీ టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

- హాజరైన వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి మధుమతి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఈరలక్కప్ప

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద మంగళవారం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈరలకప్ప ఆధ్వర్యంలో నాయకులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు కేక్ ను కట్ చేసి అక్కడకు వచ్చిన వారికి స్వీట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు చేసినటువంటి సేవలను వారు కొనియాడారు. గత రాజశేఖర్ రెడ్డి పాలనలో ఉమ్మడి రాష్ట్రం లో ని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చి వారి సొంతింటి కలను నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ ,రాష్ట్ర వక్కలిగా అనుబంధ కమిటీ అధ్యక్షులు రంగే గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి నరసే గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, వైయస్సార్సీపీజిల్లా మహిళా అధ్యక్షురాలు నాగమ్మ, , జిల్లా కార్యదర్శి జీబీ శివకుమార్, జడ్పీటీసీ అనంతరాజు, హలుకురు కాంతారాజు,, జిల్లా ఎస్సి అధ్యక్షులు నరసింహ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగా రెడ్డి, మండల కన్వీనర్ రామిరెడ్డి,ఎంపీపీ కవిత సత్య నారాయణ, మండల కన్వీనర్లు త్రిలోక్, నరసింహ రెడ్డి, ఎంజరే గౌడ్, మాజీ మున్సిపల్మా చైర్మన్ లక్ష్మీనరసమ్మ జయరాజ్, మాజీ వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జయపద్మా హనుమంత్, తాలూకా యూత్ అధ్యక్షులు కురుబ శేషాద్రి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు నరసింహ,బూత్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున,, పబ్లిక్ వింగ్ అధ్యక్షులు సికిందర్, వైఎస్ఆర్సిపి పట్టణ కన్వీనర్ సతీష్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, మధు, జనరల్ సెక్రటరీ సతీష్ కుమార్, సెక్రటరీ అంజలి, నాగేష్, తాలూకా సోషల్ మీడియా అధ్యక్షులు మాలేగోడ్,ముఖ్య నాయకులు రంగనాథ్, ధను, వైస్సార్సీపీ యువ నాయకులు దివాకర్, తిప్పేస్వామి,లక్ష్మి, ధనుంజయ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వై యస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్: - దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి డా .వై.యస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక పట్టణంలోని బైపాస్ రోడ్డు రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద, ఏ ఆర్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న స్థలంలో వైసీపీ నేత కొండూరు వేణుగోపాల రెడ్డి ఆధ్వర్యంలో రాజన్న జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం నియోజకవర్గ వైసిపి నేత కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు అబ్దుల్ ఘని, వైస్ చైర్మన్ బలరామి రెడ్డి, డా. అశ్వర్థ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటిపి హనుమంత రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లకుంట ఆనంద రెడ్డి, పట్టణ కన్వీనర్ సిఎన్పి నాగరాజు, లేపాక్షి మండల మాజీ కన్వీనర్ నారాయణ స్వామి, జెడ్పిటిసి బాణాల శ్రీనివాస్ రెడ్డి, చిలమత్తూరు మండల పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపల్లి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలసి మొదట వై.యస్.ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి రైతు సోదరులకు సన్మానం చేశారు. రైతు సోదరులకు పనిముట్లు, విచ్చేసిన ప్రతిఒక్కరికీ 20 లీటర్ల వాటర్ క్యాన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మద్దన జయప్ప, అబిబుల్లా, మాజీ కౌన్సిలర్ డి.నాగభూషణ్ రెడ్డి, బెస్తా మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, రవీంద్రుడు, సీఎం సాదిక్, కట్ల భాషా, ఆర్కే కలీల్, ఇలియాజ్, రియాజ్, రైతు సంఘం నాయకులు వెంకట్రామి రెడ్డి, గంగి రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ బసిరెడ్డి, రూరల్ జెడ్పిటిసి నాగభూషణప్ప, కడపల పురుషోత్తం రెడ్డి, బసనపల్లి సుధాకర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, పులమతి సర్పంచ్ అశ్వర్థ నారాయణ, కోడిపల్లి సర్పంచ్ మంజునాథ్, జె కె ప్రభాకర్ స్వామి, పులమతి శ్రీనివాస్ రెడ్డి, నాయన పల్లి మాజీ సర్పంచ్ తిప్పన్న, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు నరసింహా రెడ్డి, రమేష్ రెడ్డి, నవీన్ రావణ్, బెవనహళ్లి రామాంజన రెడ్డి, మల్లేష్, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, కె.ఆనంద్ రెడ్డి, మలుగురు భాను ,పార్టీ సీనియర్ నాయకులు, రైతులు, కార్యకర్తలు, అభిమానులుహాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అనంతపురం, చిత్తూరు మ్యాచ్ డ్రా

- మచ్చా దత్తరెడ్డి 164 పరుగులు 9 సిక్సర్లు, 16 ఫోర్లు
- ధరణి కుమార్, మోనిష్ అర్ధ సెంచరీలు
- మరో మ్యాచ్ లో నెల్లూరుపై కడప విజయం

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సీనియర్స్ మల్టీ డే క్రికెట్ మ్యాచ్ లో అనంతపురం జిల్లా రంజి క్రీడాకారుడు మచ్చా దత్తారెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన వృధా ఆయింది మచ్చా దత్తరెడ్డి 164 పరుగులు చేసిన జట్టుని గెలిపించలేక పోయారు. ఒంటరి పోరాటం చేసిన ఫలితం లేకపోయింది. చివరిదాకా ఆడిన ఉపయోగం లేకుండా అయిపోయింది. అనంతపురం జిల్లాకు చెందిన మిగిలిన బ్యాట్స్మెన్లు ఎవరు రాణించకపోవడంతో అనంతపురం జట్టుపై చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్ ఆధిక్యత సాధించింది. ఆంధ్ర రంజీ ప్లేయర్ మచ్చా దత్తరెడ్డి 196 బంతుల్లో 9 సిక్సర్లు, 16 ఫోర్లతో 164 పరుగులు చేశాడు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మల్టీడే క్రికెట్ మ్యాచ్ లు అనంతపురం ఆర్డీటీ క్రీడా ప్రాంగణంలోని అనంతపురం క్రికెట్ గ్రౌండ్లో అనంతపురం, చిత్తూరు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ డ్రాగా ముగిసింది. చిత్తూరు జట్టు ఇన్నింగ్స్ ఆధిక్యంతో 3 పాయింట్లు, అనంతపురం జట్టుకు 1 పాయింట్ దక్కింది. మూడోవ రోజు ఓవర్ నైట్ స్కోరు 199/4 బ్యాటింగ్ కు వచ్చిన అనంతపురం 90 ఓవర్లలో 377 పరుగులకు ఆలౌట్ ఆయింది. అనంతపురం బ్యాటర్ ఆంధ్ర రంజీ ప్లేయర్ మచ్చా దత్తరెడ్డి నిలకడగా రాణించాడు 196 బంతుల్లో 9 సిక్సర్లు 16 ఫోర్లతో 164 పరుగులు, గిరినాథ్ రెడ్డి 37 పరుగులు, వినయ్ కుమార్ 20 పరుగులు తీశారు. కడప బౌలర్లు శ్రీకాంత్ 5, ఆశిష్ రెడ్డి 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం చిత్తూరు రెండో ఇన్నింగ్స్ ను ప్రారంభించిన చిత్తూరు 192/2 పరుగులు చేశారు ధృవ 48 బంతుల్లో 2 సిక్సర్లు, 8 ఫోర్లతో 81 పరుగులు, మోనిష్ 64 అర్ధ సెంచరీలు చేశారు. జ్ఞానేశ్వర్ 41 పరుగులు చేశాడు. అనంతపురం బౌలర్లు రాజుకుల్లాయప్ప, ప్రదీప్ రెడ్డి చెరో ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు.

### నెల్లూరుపై కడప విజయం



రాయలసీమ క్రికెట్ గ్రౌండ్ లో నెల్లూరు పై కడప 5 వికెట్లతో విజయం సాధించి 6 పాయింట్లు ఖాతాలో వేసుకుంది మూడోవ రోజు ఓవర్ నైట్ స్కోర్ 179/6 బ్యాటింగ్ కు వచ్చిన నెల్లూరు 215 పరుగులకు ఆలౌట్ ఆయింది నెల్లూరు బ్యాటర్ రేవంత్ రెడ్డి 76 పరుగుల మినహా ఎవరు రాణించలేదు, కడప బౌలర్లు అరిఫ్ 4, షేక్ మొహమ్మద్ 4, షరీఫ్ 2 వికెట్లు తీసుకున్నారు. 259 పరుగులు లక్ష్యాన్ని కడప జట్టు సునాయాసంగా 43.1 ఓవర్లలో 263/5 పరుగులు చేసి పూర్తి చేసి 5 వికెట్లతో విజయం సాధించింది. కడప బ్యాటర్లు ధ్రువ 103 బంతుల్లో 3 సిక్సర్లు, 10 ఫోర్లతో 101 పరుగులు చేసి విజయానికి బాటలు వేశాడు. ధనుష్ 53, పవన్ 40, జహీర్ అబ్బాస్ 37 పరుగులు తీశారు. నెల్లూరు బౌలర్లు మాధవ్ 3, సుతేష్ రెడ్డి 2 వికెట్లు తీసుకున్నారు రేపు టోర్నమెంటుకు విశ్రాంతి ఉంటుందని తిరిగి గురువారం మ్యాచులు ప్రారంభమవుతాయని అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి భీమలింగారెడ్డి తెలిపారు.



## పంచాయతీ కార్యదర్శిపై సిపిఎం నాయకులు ఫిర్యాదు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ :మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి చెరువు భూమిని సాగు భూమి గా ప్రకటించిన తీర్మానంపై సీపీఎం నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చెందిన చెరువు భూమిని ఎలా తీర్మానం చేస్తారని ప్రశ్నించారు. పంచాయతీ కార్యదర్శిపై తక్షణమే శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ నటరాజ్ కు వినతిపత్రం సమర్పించారు.

## కరువు భత్యం, మధ్యంతర భృతి మాటేమిటి? : ఎస్టీయు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ప్రభుత్వం మౌనం వీడి ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన డీఏలు, 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెండింగ్లో ఉన్న డి ఏ లను, ఐఆర్ ను ప్రకటించాలని, అలాగే గత ప్రభుత్వం నియమించిన 12వ పిఆర్సి కమిషనర్ రాజీనామా చేసినందున వెంటనే పిఆర్సి కమిషన్ నియమించి, నిర్ణీత కాలపరిమితి లోపు నివేదిక తెప్పించుకుని, వీలైనంత త్వరగా 12వ పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ టీచర్లకు ఎంటిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు రామాంజులు, వీర మహేశ్వర, మురళి, శంకర్ రెడ్డి, శీను నాయక్, రానా ప్రతాప్, అజారుద్దీన్, జయ కుమార్ నాయక్, సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సకాలంలో పంటల బీమా చెల్లించండి



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలోని సోదనపల్లి రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు శింగనమల మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ లబ్ది పొందడానికి ఇంకా ఏమైనా సందేహాలు వుంటే రైతులు వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.గ్రీవెన్స్ మోడల్ ఆర్ఏస్కే సిబ్బంది లాగిన్ లో ఉన్నందున అర్హులు ఫిర్యాదు రూపంలో నమోదు చేసుకోవాలని సూచించారు.పంటల భీమా చెల్లించండి...రైతులందరూ బ్యాంకుల ద్వారా ఖరీఫ్ 2025 సంవత్సరానికి సంబంధించి రైతులు సాగు చేసిన పంటలకు భీమా ప్రీమియం చెల్లించాలని తెలియజేశారు.వాతావరణ ఆధారిత పంటల భీమా పథకంలో వేరుశనగ ఎకరాకు 640 చెల్లిస్తే భీమా 32వేలు వుంటుందని తెలియజేశారు.ప్రత్తి ప్రీమియం ఎకరాకి 1140 చెల్లిస్తే భీమా ఎకరాకి 38వేలు వర్తిస్తుందని తెలియజేశారు.ఈనెల 15లోపు గడువు భీమా చెల్లించవచ్చని తెలియజేశారు.ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన క్రింద కంది ఎకరాకి 80 చెల్లిస్తే భీమా ఎకరాకి 20వేలు,జొన్న ఎకరాకి 84 చెల్లిస్తే భీమా 21వెయ్యి,మొక్కజొన్న ఎకరాకి 132 చెల్లాస్తే భీమా ఎకరాకి 33వేలు వుంటుందని తెలియజేశారు.చివరి తేదీ ఈ నెల 31లోపు చెల్లాంచాలని అన్నారు.వరి ఎకరాకి ప్రీమియం 164 చెల్లిస్తే 41వేలు భీమా వుంటుందని చివరి తేది ఆగస్ట్ 15లోపు చెల్లించాలన్నారు.ఆముదం ప్రీమియం ఎకరాకి 80 చెల్లాస్తే భీమా ఎకరాకి 20వేలు వుంటుందని చివరి తేదీ ఈనెల 31లోపు చెల్లించు కోవాలని ఏ రైతన్నలకు తెలియజేశారు.

## గ్రంథాలయంను ఆకస్మిక తనిఖీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని గ్రంథాలయంను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమా అస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. గ్రంథాలయ సెస్ కు సంబంధించి సంబంధిత అధికారులను సంప్రదించి వసూలు చేయాలని తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి కృష్ణ ,గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యుత్ సరఫరాకు ప్రత్యేక కార్యాచరణ

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో మెరుగైన వసతుల కల్పనకు ప్రత్యేక కృషి

### హై టెన్షన్ విద్యుత్ సరఫరాపై ఆరా.. ప్రత్యేక కమిటీని నియమిస్తున్నాం

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం

అనంతపురం, మేజర్ న్యూస్:నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో మెరుగైన వైద్య సేవలను అందించే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం మంగళవారం స్పష్టం చేశారు. గత ఏడాది క్రితం ఆగిపోయిన హై టెన్షన్ విద్యుత్ సరఫరా కు సంబంధించి పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యచరణను రూపొందించామని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక కమిటీని నియమించామన్నారు. ఇందులో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి, ఎమర్జెన్సీ మెడిసిన్ హెచ్ ఓ డి డాక్టర్ శ్రీనివాసులు, అనస్తీషియా హెచ్ ఓ డి, జనరల్ మెడిసిన్ హెచ్ ఓ డి లను ఇందులో సభ్యులుగా చేయడం జరిగిందన్నారు. వారు సమగ్రంగా విచారణ జరిపి రోగులను ఇతర విభాగాలకు బదిలీ చేసే క్రమంలో సమగ్ర విచారణ చేసిన తర్వాత హై టెన్షన్ విద్యుత్ సరఫరాకు సంబంధించి పనులను వేగవంతంగా పూర్తి చేసే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. వీటికి సంబంధించి విద్యుత్ శాఖ అధికారులతో కూడా ప్రత్యేకంగా మాట్లాడామన్నారు. ఈ అంశం ద్వారా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యంత పారదర్శకంగా విద్యుత్ సరఫరా కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా గత ఏడాది నుంచి ఈ ప్రాజెక్టు పూర్తిగా మరుగున పడిన నేపథ్యంలో ప్రత్యేక కార్యచరణతో దీనిని అమలులోకి తెచ్చేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించి ఆసుపత్రి అభివృద్ధి ప్రధాన



లక్ష్యంగా పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యుత్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశాలను నిర్వహిస్తున్నమన్నారు.

### అంతర్గత రోడ్ల నిర్మాణానికి కార్యాచరణ

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ప్రధానంగా రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించే దిశగా ప్రత్యేక కార్యక్రమాలను అంతర్గతంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నామని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తెలిపారు. ఇందులో భాగంగా ఆయా విభాగాలకు రోగులను తరలించేందుకు ప్రత్యేకంగా అంతర్గత రోడ్ల నిర్మాణానికి ఆమోదం తెలిపామన్నారు. క్యాజువాలిటీ నుంచి ప్రత్యేకంగా ఏఎంసీ కి రోగులను తరలించేందుకు ప్రత్యేకంగా రోడ్డును వేయిస్తున్నామన్నారు. ఆసుపత్రి పరిధిలో వివిధ అంశాలకు సంబంధించి రోగుల మెరుగైన సేవలే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.

# జన హృదయ నేత..డాక్టర్ వైఎస్ఆర్

- వైఎస్ చలవతోనే రాయలసీమకు కృష్ణా జలాలు - రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత వైఎస్దే
-వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ - అనంతలో మహానేత వైఎస్ఆర్కు ఘన నివాళి
- సేవా కార్యక్రమాలు చేపట్టిన వైసీపీ శ్రేణులు - రక్తదానం చేసిన 130 మంది నాయకులు, కార్యకర్తలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జన హృదయ నేత అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. వైఎస్ఆర్ భౌతికంగా లేకపోయినా అందరి హృదయాల్లో బతికే ఉన్నారని తెలిపారు. మంగళవారం అనంతపురంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. 130 మంది రక్తదానం చేశారు. అనంతరం వైసీపీ ఇంటెలెక్చువల్ వింగ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి కట్టుబడి తానీషా, రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరయ్య, జిల్లా అధ్యక్షుడు రమేష్, నగర అధ్యక్షుడు జయప్రకాష్రెడ్డి, దాసిరెడ్డి ఆధ్వర్యంలో డెయిరీ ఆవిష్కరించారు. కమలానగర్లో ఉన్న 'నిరాశ్రయ' వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు.

### వైఎస్ర్ విగ్రహానికి నివాళి

వైఎస్ఆర్ జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి వైసీపి శ్రేణులతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. అనంతరం ప్రభుత్వ సర్వజనాస్పత్రి వద్ద అన్నదానం నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్వజనాస్పత్రిలో 108 వాహన సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. ఆ తర్వాత వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్మోహన్రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ కాలనీ సమీపంలోని నేషనల్ పార్క్ వద్ద ఉన్న రాకేష్ వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. ఆశ్రమంలో వృద్ధులతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం లక్ష్మీనగర్లో ఉన్న రెయిన్బో అనాథాశ్రమంలో బీసీ సెల్ అనంతపురం నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మన్న ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.



### వైఎస్ స్ఫూర్తితో వైఎస్ జగన్ పాలన

వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితోనే వైఎస్ జగన్ ఐదేళ్ల పాలన సాగిందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేదరికాన్ని పొగొట్టడానికి అనేక చర్యలు తీసుకున్నారన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలో కరువును పారదోలడానికి జలయజ్ఞం ద్వారా 86 ప్రాజెక్టులకు రూపకల్పన చేశారన్నారు. ఈ రోజు రాయలసీమకు కృష్ణా జలాలు వస్తున్నాయంటే అది వైఎస్ రాజశేఖరరెడ్డి చలవతోనేనని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తీసుకొచ్చి పనులు ప్రారంభించిన ఘనత కూడా వైఎస్ఆర్దేనని తెలిపారు. పేదలకు విద్యను చేరువ చేయడానికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తెచ్చారని గుర్తు చేశారు. దీని వల్ల వేలాది మంది ఉన్నత విద్యను అభ్యసించారన్నారు. అదేవిధంగా పేదలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని అందించారని తెలిపారు. 108.. 104 వాహనాలను తెచ్చిన ఘనత కూడా వైఎస్ఆర్దేనని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి వారి సొంతింటి కలను సాకారం చేశారన్నారు. పరిపాలకుడు అంటే ఎలా ఉండాలో తెలియజేసిన నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని కీర్తించారు. తండ్రి ఒక అడుగు ముందుకు వేస్తే ఆయన తనయుడిగా వైఎస్ జగన్మోహన్రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రెండు అడుగులు ముందుకు వేసి సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. వైఎస్ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధన కోసం పని చేస్తామని స్పష్టం చేశారు.



## ఘనంగా వైఎస్ఆర్ జయంతి

పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని వైఎస్ఆర్ జయంతి వేడుకలు మంగళవారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలకు మేలైన సంక్షేమం అందించారు కాబట్టే వైఎస్సార్ అందరి గుండెల్లో నిలిచిపోయారన్నారు. రైతే రాజులా ఉండాలని వైఎస్సార్, జగన్ పాలన అందించారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనంత మంచి చేసిన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా భావించి పాలన అందించారని తెలియజేశారు. ఉచిత విద్యుత్ తో ఎంతో మంది రైతులు మేలు పొందారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల రైతుల గుండెల్లో వైఎస్సార్ నిలిచిపోయారన్నారు. పేదవాడికి విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చింది వైఎస్సార్ ఘనతే అన్నారు. దేశంలోనే ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ఫీజురీయింబర్స్మెంట్ వల్ల ఎంతో మంది నిరుపేద విద్యార్థులు విద్యావంతులయ్యారన్నారు. విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. వైఎస్సార్ ఆశయాల సాధన కోసం ఏర్పాటైన పార్టీ వైఎస్సార్సీపీ అన్నారు. తండ్రి పాలనను మరిపించేలా సంక్షేమం అందించిన నాయకుడు వైఎస్ జగన్అన్నారు. తండ్రి నాలుగు అడుగులు వేస్తే కొడుకుగా జగన్ 10 అడుగులు ముందుకు వేశారన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అందరికీ మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ కాలేజీలను తెచ్చారన్నారు. కూటమి పాలనలో అరాచకం కొనసాగుతోందన్నారు. కక్ష సాధింపులకే అధికారాన్ని వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. అన్ని వర్గాల వారు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి అరాచకాలను తిప్పికొట్టేలా పోరాడి.. వైఎస్సార్సీపీని అధికారంలోకి తెచ్చుకుందాం' అని పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చెన్నకేశవరెడ్డి, చుక్కలూరు దిలీప్ రెడ్డి, ఈశ్వర్రెడ్డి, ఆసీఫ్, ఫరియాద్, సాలేహా, రామచంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

## బెరాక ఆశ్రమానికి అనుమతులు లేవు




కూడేరు మేజర్ న్యూస్:కూడేరు మండలం గోటుకూరు గ్రామం నందు ఉన్నటువంటి బెరాక ఆశ్రమంపై సోమవారం 7-7-2025 న తేదీన యూట్యూబ్ ఛానల్ లో ప్రచారమైన కథనం మేరకు బెరాక ఆ వారు చేసిన భూ ఆక్రమణ పై పత్రిక విలేకరులకు వివరణ ఇచ్చారు. గొటుకూరు గ్రామ సర్వే నంబర్ 72-4 మరియు 69 నందు నిర్మించిన కట్టడాలను అక్రమంగా తొలగిస్తున్నారని వచ్చిన వార్తకు పైని తెలిపిన యూట్యూబ్ ఛానల్ వార్తలు అవాస్తవమని సదరు సర్వేనెంబర్ లోని భూములు ప్రభుత్వ భూములు అని బెరాక అనాధాశ్రమం వారికి ఈ సర్వే నంబర్ల నందు ఎటువంటి అనుమతులు లేవని బెరాక అనాధ ఆశ్రయమునకు భూమి కేటాయించబడలేదని గతంలో వీరు 74- 4 సర్వే నంబర్ నందు ఉన్న ఆశ్రమం కట్టడాలు క్రమం క్రమంగా సర్వే నంబర్ 69 లో ని మిగతా భూమిని ఆక్రమించుకుంటూ దాని పక్కనే ఉన్న ప్రభుత్వ చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని మరియు చాకిరేవు స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించినట్లు సమాచారం మేరకు ఫీల్డ్ ఎంక్వయిరీ చేయడం జరిగిందని 69, మరియు 74 సర్వే నెంబర్లను రెవెన్యూ రికార్డర్ నందు పరిశీలించగా అది ప్రభుత్వ గా రికార్డులు తెలియజేస్తున్నాయని బెరాక ఆశ్రమం వారు ఆక్రమించిన ప్రభుత్వం భూమి లోనే చెత్తతో సంపద తయారీ కార్యక్రమాలకు విఘాతం కలుగుతున్నాయని గతంలో ఈ విషయంపై ఏపీ భూ ఆక్రమణ చట్టం 1905 చట్టం సెక్షన్ 7 మేరకు బెరాక ఆశ్రమం వారికి 17-02-2025 న నోటీసులు జారీ చేయడం జరిగిందని సదరు నోటీసులను ఆశ్రమం నిర్వాహకులైన శ్రీరాముల 18-02-2025 నోటీస్ తీసుకోవడం జరిగిందని ఈ నోటీసుకి నాటినుండి నేటి వరకు వివరణ కానీ ఆధారాలు కానీ సమర్పించలేదని ప్రభుత్వ భూములు ఆక్రమణ చట్టం 1905 చట్టం మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దారు మహబూబ్ బాషా తెలియజేశారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : నగరంలోని డి ఫోర్ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు నగరంలోని విద్యుత్ నగర్ సర్కిల్ అరవింద్ నగర్ ఆదర్శనగర్ జీసస్ నగర్ అశోక్ నగర్ సాయి నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ నాయక్ నగర్ లక్ష్మీనరసయ్య కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని తెలిపారు.

# వైకాపా ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు పడకేశాయి

### - ఉపాధిహామీ ద్వారా పండ్లతోటల పెంపకం పునః ప్రారంభం
### - చిన్నకారు రైతులకు పండ్లమొక్కల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం, మేజర్ న్యూస్: నీటి వసతి లేని మెట్టభూముల్లో పండ్ల తోటల పెంపకం రాయితీ కార్యక్రమాన్ని మళ్లీ పునః ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. గత వైకాపా పాలనలో కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాల్లో శ్రద్ధ పెట్టని కారణంగా తొలినాళ్లలో వచ్చిన గ్రాంట్లను పక్కదారి పట్టించిన ఫలితంగా అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలు పడకేసినట్లు ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి శాఖ తిరిగి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పండ్ల తోటల పెంపకాన్ని ఆయన మండలంలోని ఆవులదట్ల గ్రామంలో రైతులు శివానందనాయక్, శీనా నాయక్ పొలాల్లో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా ఖర్చులతో కలిసి రూ.68 లు ఖర్చు అయ్యే మొక్కలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఎకరాకు రూ.1లక్ష ప్రకారం మూడేళ్ల పాటు పెట్టుబడి, నీటి సౌకర్యం కోసం ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. జిల్లాలో 8వేల ఎకరాల్లో చిన్న, సన్నకారు రైతుల మెట్ట భూముల్లో పండ్లతోటల పెంపకాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. 8 వేల ఎకరాలకు మూడు సంవత్సరాల్లో రూ.80కోట్లు మొక్కల సంరక్షణకై రైతుల ఖాతాల్లోకి జమ అవుతాయన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఐదు మండలాల్లోను 500 ఎకరాల మెట్ట భూముల్లో పండ్ల తోటల సాగుకు సన్నద్ధం అయినట్లు తెలిపారు. ఇప్పటికే 200 ఎకరాల విస్తీర్ణంలో గుంతలు తీశారని, మొక్కలు కూడా వచ్చాయని, వాటిని నాటుకుంటే ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహకారం సకాలంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఇతోధికంగా రైతులకు ఉపయోగపడే గోకులం షెడ్లు కూడా ఇప్పటికే రైతులకు మంజూరు చేయించామన్నారు. కావున చిన్న, సన్నకారు రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఏపీడీ నాగేశ్వర రావు, ఎంపీడీఓ కొండన్న, ఏపీఓ రవి, ఈఓపీఆర్డీ మురళీ కృష్ణ, మండల కన్వీనర్ హనుమంతు, మాజీ జడ్పీటీసీ విజయ్ కుమార్(అప్పాజి) రామస్వామి, కాటా వెంకటేశులు, కాటా ప్రసాద్, హనుమంతు రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దిక్సూచి

### - మాజీ ఎమ్మెల్యే. దుద్దుకుంట



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు, కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒక దిక్సూచిలా పనిచేశారని, అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం వైయస్సార్ 76వ జయంతిని పురస్కరించుకొని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కోసి నాయకులు, కార్యకర్తల మధ్యలో ఆయన మాట్లాడు తూ ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, 108, రైతు రుణమాఫీ ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు అర్హులందరికీ వర్తింప చేశారని, వైయస్సార్ ను నేటికీ ప్రజలు గుర్తుపెట్టుకున్నారని కొనియాడారు. ఆయన మరణం అనంతరం తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి మన అందరితో మమేకమై పార్టీని స్థాపించి తండ్రి ఆశయాలకు దీటుగా రాష్ట్ర ప్రజలను అభివృద్ధివైపు నడిపించారని తెలిపారు. బాబు షూరిటీ, మోసం గ్యారెంటీ అని ప్లేకార్డులతో నిరసన తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు, కార్యకర్తలు, క్షేత్రస్థాయిలో వైకాపా పార్టీ బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ, తుమ్మల పర్వీన్, శామీర్ భాష, స్థానిక సర్పంచ్ గోవిందు, మండల కన్వీనర్ లక్ష్మీపతి రెడ్డి, బిసి, నాయకులు రాజు సర్పంచ్ రంగారెడ్డి, నాయుడు, జడ్పిటిసి కుర్లి దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట రంగారెడ్డి, సురేందర్ రెడ్డి, ఆది, అంజనప్ప, భాస్కర్ రెడ్డి, కుర్లి రంగారెడ్డి, బాబ్జాన్, రామచంద్ర రెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 76వ వైఎస్సార్ జయంతి వేడుకలు



తనకల్లు, మేజర్ న్యూస్ : కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బియస్ మక్బూల్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 76 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఆయన చేసిన సేవలను కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు గా భావించి పాలన చేసి ఉచిత విద్యుత్తుతో ఎంతో మంది రైతులకు మేలు చేస్తున్నారు. పేదవాడు విద్య, వైద్య అందుబాటులోకి తేవడంతోపాటు ఫీజు రియంబర్స్మెంట్ వల్ల ఎంతోమంది విద్యావంతులకు మేలు చేశారన్నారు. ఆరోగ్య శ్రీ ప్రవేశపెట్టి అనేక మందికి ప్రాణదాతగా నిలిచారన్నారు. ఆయన బాటలోనే తన ఆశయాలకు అనుగుణంగా తనయుడు జగన్మోహన్ రెడ్డి అందించారన్నారు. ఈ కార్య క్రమంలో భక్తవత్సల రెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, విజయలక్ష్మి, రెడ్డప్ప రెడ్డి, భయ్యా రెడ్డి, నరేంద్ర, బిఎస్ కలాం, బీరప్ప, కొండ కుమార్, ముస్తఫా, సూర్యనారాయణ, రమేష్ నాయక్, రమణారెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, నరసింహారెడ్డి,బిఎస్ కలామ్, నిజాం, శంకర, మోహన, తులసమ్మ , రెడ్డి శేఖర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, రామకృష్ణ, నరసింహులు, మాధవ రెడ్డి, శంకర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి నగర్‌లో చైన్ స్నాచింగ్.

### రూరల్ పోలీసులు కేసు నమోదు విచారణ..

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని రూరల్ పరిధిలోనీ నందమూరి నగర్ లో నివాసం ఉంటున్న, పద్మావతి (55)చిల్లర కొట్టు వ్యాపారం చేసుకుంటుంది ..గుర్తుతెలియని వ్యక్తి తనకు వాటర్ బాటిల్ కావాలని కొనుగోలు చేశారు.. వాటర్ బాటిల్ తెచ్చి ఇచ్చే క్రమంలో వెనుకవైపుగా వెళ్ళి, పద్మావతి మెడలో ఉన్న గొలుసును దొంగతనం చేసి పరారీ, అయ్యాడు. నిర్ఘాంత పోయిన, పద్మావతి తన మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారం గొలుసు చోరీ అవడంపై ,ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానికంగా ఉన్న రూరల్ పోలీసులు కు ,ఫిర్యాదు చేసింది .రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.



## ఎన్ సీసీ విద్యార్థుల ఎంపిక

పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎన్ సీసీ విద్యార్థుల ఎంపిక నిర్వహించినట్లు ఎన్ సీసీ అధికారి రామాంజనేయులు పేర్కొన్నారు. 2025–2026 విద్యా సంవత్సరానికి సంబంధించి అనంతపురం నుంచి 6వ ఆంధ్ర బెటాలియన్ హవల్దార్ కైలాష్ తన సిబ్బందితో కలిసి ఈ ఎంపిక చేప ట్టారన్నారు. బాలికలలో 17మంది, బాలురలో 32 మందిని ఎంపిక చేశారన్నారు. ఎన్ సీసీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

## ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



పామిడి, మేజర్ న్యూస్: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎంఈఓ జయానాయక్ నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఓ ప్రైవేట్ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ప్రధానోపాధ్యా యుల సమావేశంలో ఈ నగదు బహుమతులను ఆయా పాఠశాలల హెచ్ఎంలకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి, మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశా లల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థికి రూ.4వేలు మొత్తం రూ.10వేలును ఎం ఈఓ జయానాయక్ వారి తండ్రి గాంగేనాయక్ జ్ఞాపకార్థం అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు.

## ఘనంగా వైయస్సార్ 76వ జయంతి వేడుకలు



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ప్రధాన కూడలి నందు మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుక లను మండల కన్వీనర్ గజ్జల రవీంద్ర రెడ్డి, మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడ్డారని, అదే విధంగా కిలో రెండు రూపాయల కే బియ్యం పంపిణీ ,ఆరోగ్య శ్రీ, జలయజ్ఞం, రుణ మాఫీ, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి ఎన్నో పథకాలు అందించి సంక్షేమ సారథి ప్రజల గుండెల్లో చిరకాలం ఉండే విధంగా ఆయన పాలన సాగిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మండల వైస్ కన్వీనర్ శంకర్ నాయుడు, జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, ఎంపీటీసీ ఇక్బాల్, మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి ,గజ్జల లోకేష్ రెడ్డి, మైనార్టీ సెల్ ఎస్.జె బావుద్దీన్, డాక్టర్ ఖాజావలి, ఆజాద్, నటరాజ్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకం

తాడిమర్రి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం సమీపంలో మంగళవారం రైతు కిష్టప్ప పొలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి పండ్ల తోటల పెంపకం కార్యక్రమం నందు కూటమి నాయకులు పాల్గొని చీనీ మొక్కలు నాటారు. . ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకట రంగారావు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం ) కింద పండ్ల తోటల పెంపకం కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ప్రస్తుతం తాడిమర్రి మండలంనకు 250 ఎకరాలు టార్గెట్ గా ఇవ్వడం జరిగిందని తెలిపారు.కూటమి నాయకులైన టీడీపీ కన్వీనర్ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని రైతాంగాన్ని వారి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పండ్ల తోటల పెంపకం కోసం ప్రోత్సాహం తెలిపారు, అలాగే .బీజేపీ కన్వీనర్ రామ్మోహన్,పక్కీరా రెడ్డి, రంగయ్య, సుధాకర్ నాయుడు, పాపా నాయుడు, భాస్కర్ గౌడ్, కుళ్లాయి రెడ్డి , డీలర్ రవీంద్రారెడ్డి, మురళి గౌడ్, వినోద్ కుమార్ లతో పాటు అధికారులు డిప్యూటీ ఎంపిడిఓ విజయ్ శేఖర్ నాయుడు, ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి, ఈసి సాయికృష్ణ, %టూ% లు వెంకట్ కృష్ణ, అరుణ లతో పాటు పంచాయతీ కార్యదర్శి రిజ్వానా, గణేష్, వెంకట్రామి రెడ్డి లు రైతులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### – ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయాన్ని పాత పద్ధతుల్లోనే కొనసాగించాలి

కదిరి, మేజర్ న్యూస్ :రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 6400 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్, పసిఫిక్ దీవెన బకాయిలను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహ మూర్తి, శేషం మహేంద్రలు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద నాయకులు నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర లో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, జీవో నెంబర్ 77 రద్దు చేయాలని , ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమయాన్ని పాద పద్దతి లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డిగ్రీ ,ఇంజనీరింగ్, పీజీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక ఉద్యోగ అవకాశాలు పొందలేక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన 77 జీవోను రద్దు చేస్తామని మంత్రి నారా లోకి హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన కూడా ఆ హామీని నిలబెట్టుకోలేదంటూ విమర్శించారు. విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలను విడుదల చేయాలంటే




డిమాండ్ చేస్తూ ఈనెల 11న రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ కార్యాలయాల వద్ద మహా ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, జగన్మోహన్, మహేష్, గోపీచంద్, భరత్, పవన్, చరణ్,ఈశ్వర్, యోగి తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో భగ్గుమన్న వైసీపీ శ్రేణులు

### – వైయస్సార్ జయంతి వేడుకలలో ఎవరికి వారు యమునా తీరు
### – రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వర్గయుల మధ్య చిచ్చురేపిన జయంతి కార్యక్రమం
### – నియోజకవర్గంలో ఎక్కడా పాల్గొనని పెద్దారెడ్డి





అనంతపురం మేజర్ న్యూస్ : తాడిపత్రి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు రెండుగా విభజించి పోయారు. వైయస్సార్ జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాన్ని ఎవరికి వారు యమునా తీరుగా నిర్వహించారు. ఈ అంశానికి సంబంధించి రమేష్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఆయన తాడిపత్రికి చెందిన కీలక నేత మైనార్టీ నాయకుడితో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనకు మద్దతుగా కార్పోరేటర్లు రాఘవేంద్ర కుమార్ మైనార్టీ నేత జబ్బర్ లు అండగా నిలిచారు. వీరు ముందు నుంచి తాడిపత్రి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా పెద్దారెడ్డిని నియమించవద్దని ఆయనని వ్యతిరేకిస్తున్నారు. దీంతో ఈ అంశంలో ఆయన అత్యంత కీలకంగా వ్యవహరిస్తూ రమేష్ రెడ్డి మరోసారి తెరపైకి వచ్చారు. ఈ నేపథ్యంలో పులివెందులకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం చేరుకోగా ఆయనను రమేష్ రెడ్డి కలిశారు. నీకు అంత మంచే జరుగుతుందని హామీ ఇచ్చినట్లుగా ప్రస్తుతం తాడిపత్రిలో పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగుతోంది. ఆ అంశాన్ని బలపరుస్తూ మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమానికి ఒకవైపు రమేష్ రెడ్డి మరోవైపు పెద్దారెడ్డి వర్గానికి చెందిన వారు వేరువేరుగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరం స్వర్ణలతతో పాటుగా ఇతర ముఖ్య నేతలు పెద్ద రెడ్డి వర్గాన్ని బలపరుస్తూ కార్యక్రమం చేపట్టారు. దీంతో ప్రస్తుతం తాడిపత్రి నియోజకవర్గం లో గందరగోళ పరిస్థితి నెలకొంది. పెద్ద రెడ్డి గత ఏడాది నుంచి తాడిపత్రి నియోజకవర్గం వైపు కూడా రాలేని పరిస్థితి నెలకొని ఉన్న నేపథ్యంలో ఆయనను పూర్తిగా తప్పించి ఇతరులకు కేటాయించాలని పెద్ద ఎత్తున కార్యకర్తలు కోరుతున్నారంటూ ప్రచారం సాగుతోంది. మరోవైపుగా ఓ మైనార్టీ నాయకుడితో నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్న రమేష్ రెడ్డి తరువాత అభ్యర్థిగా వ్యవహరిస్తారని ఆయన కే సమన్వయకర్తగా నియమిస్తారంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. కనీసం పెద్దారెడ్డి తన వర్గాన్ని నిలుపుకోలేని పరిస్థితి నెలకొని ఉందని దీంతో ఆయన నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలలో కనీసం ఆయన పాల్గొనలేక పోవడమే కార్యకర్తలకు భరోసాని అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందారంటూ దీంతో తాడిపత్రి నియోజకవర్గంలో తన ఉనికిని పూర్తిగా కోల్పోతున్నారని ఉద్దేశంతోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయనను తప్పించి కొత్త ముఖాన్ని నియోజకవర్గంలో పరిచయం చేయాలనే ఉద్దేశం ఉన్నట్లుగా పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. ఈ అంశాన్ని ప్రధానంగా బలపరుస్తూ మంగళవారం జరిగిన జయంతి వేడుకలు పూర్తి బలాన్ని చేకూర్చాయి. దీంతో ప్రస్తుతం ఈ అంశం తాడిపత్రి నియోజకవర్గం తో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా చర్చనీ అంశంగా మారింది. ఒకవైపు గత ఏడాది నుంచి కార్యకర్తలకు ఎలాంటి భరోసాను కల్పించకుండా పూర్తి నియోజకవర్గంలో తన పట్టును కోల్పోయారని ఆ ఉద్దేశంతోనే ఆయనను తాడిపత్రి నియోజకవర్గం నుంచి తప్పించాలని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోందంటూ దుమారం రేగింది. దీంతో తాడిపత్రి నియోజకవర్గంలో ప్రస్తుతం రమేష్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా త్వరలోనే బాధ్యతలు స్వీకరిస్తారంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. దీనికి బలం చేకూరుస్తూ పెద్దారెడ్డిని వ్యతిరేకిస్తున్న ఆయన ప్రత్యర్థులైన వారు ఆయనకు వ్యతిరేకంగా రమేష్ రెడ్డిని బలపరుస్తూ మొత్తం వ్యవహారాన్ని ముందుకు నడుపుతు న్నారు. దీంతో ఈ అంశంలో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రానున్న కాలంలో పెద్దారెడ్డి పూర్తిగా రాజకీయాలనుంచి తప్పుకుంటారు అనే ప్రచారం కూడా సాగుతోంది.






## వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం

అనంతపురం, మేజర్ న్యూస్ : సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ సీనియర్ సిటిజనుల కోసం జాతీయ సంరక్షణ జాతీయ కార్యాచరణ సంస్థ వారిచే ప్రతిపాదన చేయబడి వృద్ధులను సంరక్షణ చేసే వారి కోసం శిక్షణ ఇవ్వడానికి హైదరాబాద్ కు చెందిన హెరిటేజ్ ఫౌండేషన్ రీజినల్ రిసోర్స్ శిక్షణ సెంటర్ సకారం తో అనంతపురం శ్రీ సత్యసాయి జిల్లాలలో ఎంపిక చేసిన 8 వృద్ధాశ్రమల నిర్వాహకులకు వృద్ధుల సంరక్షణకు మంగళవారం జిల్లా విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ హెరిటేజ్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణలో భాగంగా పాల్గొన్న సహాయ సంచాలకులు అర్చన మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది వృద్ధులు ఎటువంటి ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. అలాంటి వారి స్థితిగతులను తెలుసుకొని మానవతా దృక్పథంతో సేవలందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వృద్ధాశ్రమ సంరక్షకులు కూడా వారిని ప్రత్యేక శ్రద్ధతో సేవలందించడం మానవత విలువలకు నిదర్శనమన్నారు. ఎంతో సేవాభావంతో ఈ శిక్షణ కార్యక్రమానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న హైదరాబాద్ హెరిటేజ్ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర రాష్ట్రం తో పాటు తెలంగాణ మరియు అండమాన్ ప్రాంతాలలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బేడ, బుడగజంగమలకు కులధృవీకరణ ఇవ్వండి

### – ఏఐవైఎఫ్ నాయకుల డిమాండ్



రాయదుర్గం, మేజర్ న్యూస్: సంచారం చేస్తూ జీవనం సాగించే బేడ, బుడగజంగమ కులస్థులకు కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చి, వారి పిల్లలను చదువుకోనివ్వాలంటూ ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకులు మాట్లాడుతూ బేడ, బుడగ జంగమ పిల్లలు చదువుకోవాలా? లేక అడుక్కోవాలా? అనే నినాదంతో ప్రభుత్వాన్ని నిలదీస్తున్నట్లు తెలిపారు. 2008 వరకు ఎస్సీ కులధృవీకరణ పత్రాలు తీసుకున్న బుడగజంగాలకు అప్పటి ప్రభుత్వం కులధృవీకరణ పత్రాలు ఇవ్వకుండా నిలిపివేసిందన్నారు. అప్పటి నుండి ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా తీర్మానాలతో కాలయాపన చేస్తున్నారే గాని, కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తూ, బుడగ జంగాల పిల్లలను చదువుకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆ కులప్రజలను ప్రభుత్వం గుర్తించి, వారికి కులధృవీకరణ పత్రాలు జారీ చేసి , భావితరాల యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమబాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శంకర్, మారేష్, సురేష్, ఆనంద్, కృష్ణప్ప, బనవరాజు తదితరులు పాల్గొన్నారు.

## 9న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఆటో బంద్ జయప్రదం చేయండి




అనంతపురం, మేజర్ న్యూస్ : కార్మిక సంఘాల అనుబంధం ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఆర్ట్స్ కాలేజ్ దగ్గర నుండి టవర్ క్లాక్ సప్తగిరి సర్కిల్ శ్రీకంఠం సర్కిల్ జూనియర్ కాలేజ్ మీదుగా ఆర్ట్స్ కాలేజ్ దగ్గరికి చేరుకోవడం జరిగింది ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం జూలై 9వ తేదీన దేశ వ్యాప్త జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్స్ ను తక్షణం రద్దు చేయాలి జీవో నెంబర్ 21 రద్దు చేస్తూ ఆటో కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి వాహన మిత్ర అమలు చేయాలి రాపిడోను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి రాజారెడ్డి అధ్యక్షుడు రాజేష్ గౌడ్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు యేసు రత్నం సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు వై వెంకట్ నారాయణ మూర్తజ ఆటో యూనియన్ కార్యదర్శులు ఎన్టీఆర్ శ్రీనివాసులు ఆజాం భాష ఆదినారాయణ నాయక్ రాజు ఆదినారాయణ నాగరాజు రామాంజనేయులు స్వాతి కవిత భాష తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమలో సామాజిక న్యాయం జరగాలి

## – రాయలసీమ ప్రజావేదిక చర్చా వేదికలో వక్తలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాయలసీమ ప్రాంతంలో సామాజిక న్యాయం చేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్ ఎం బాషా పేర్కన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో రాయలసీమ సమస్యలపై ప్రజా ఉద్యమ కారుడు పసలూరి ఓబిలేసు అధ్యక్షతన చర్చావేదిక జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ ఎం బాష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెప్టెంబర్ 14 న పసలూరి ఓబిలేసు ఆధ్వర్యంలో రాయలసీమ ప్రజా వేదిక ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో స్థానికంగా ప్రజా సంఘాలు, మేధావుల సూచనలు, సలహాలు కోసం సమావేశం ఏర్పాటు చేశారు. తర్వాత మిగతా రాయలసీమ జిల్లాలో కూడా ఇలాంటి సభలు ఏర్పాటు చేసి అందరి సూచన , సలహాలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా బాషా మాట్లాడుతూ రాయలసీమలో సామాజిక న్యాయం జరగాల్సిన ఆవశ్యకత చాలా వుందాన్నారు. తన సామజిక ఉద్యమ చరిత్రలో మొదటి సారి సామాజిక రాయలసీమ అంశం చర్చకు వచ్చిందన్నారు. అమరావతి రాజదానిలో జరిగే ఉద్యోగ నియామకాలలో రాయలసీమ అభ్యర్థులకు అన్యాయం జరిగే ప్రమాదం వుంద్నారు. అమరావతి రాజదాని పరిధిలో జరిగే ఉద్యోగ నియామకాలకు ఫ్రీ జోన్ ఏర్పాటు చేయాలన్నారు. మిగతా వక్తలు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇప్పటి వరకు వ్యవసాయం, సాగునీరు లాంటి అంశాలపై రాయలసీమ ఉద్యమాలు జరిగాయని, సామాజిక అంశాలు కూడా చర్చ చేయాలని, వాటి కోసం పోరాడాలని డిమాండ్ చేశారు.ఎయిమ్స్ ను రాయలసీమకు తరలించాలని డిమాండ్ చేశారు. స్థానిక సహజన




ఖనిజ వనరుల ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. వలసన నివారణ కోసం ఉపాధి హామీ పథకం ఏడాది పొడవునా కొనసాగించి, కనీస వేతనం ద్వారా రోజుకు రూ 500 ఇవ్వాలని డిమాండ్ చేశారు.హెచ్ ఎల్ సి నీటి వినియోగం కోసం సమాంతర కాలువ అనివార్యమన్నారు. హంద్రీ -నీవా కాలువకు సిమెంట్ నిర్మాణాలు చేస్తే ఈ ప్రాంతంలో భూగర్భ జిలాలు అడుగంటిపోతాయని, కాలు వల కోసం భూములు త్యాగం చేసిన రైతుల అన్యాయం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రాచర్ల హరి, వైసిపి ఎస్ సి సెల్ రాష్ట్ర నాయకులు చామలూరి రాజగోపాల్, బిటిపి గోవింద్, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి వేమన, రాయల సీమ ప్రజా సమితి సీనియర్ నాయకు శంకర కుళ్లాయప్ప , వైసిపి ట్రేడ్ యూనిన్ నాయకు రాజారత్నం, పికేఎం జిల్లా అధ్యక్ష్య కార్యదర్శులు విజయ్, చంద్రప్ప, ఐఎఫ్ టియు నగర అధ్యక్యకార్యదర్శులు ఎర్రిస్వామి, దావీద్ పాల్గొన్నారు.

# హిందూపురం వైసిపిలో బయటపడ్డ వర్గ విభేదాలు

## – విడివిడిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు





హిందూపురం మేజర్ న్యూస్:- దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై .ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా హిందూపురంలో వైసీపీ నాయకుల మధ్య ఉన్న వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి. పట్టణంలో వైసీపీ నేతలు మూడు వర్గాలు ఎవరికివారు వారి అనుచర వర్గంతో రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. వైసిపి సమన్వయకర్త దీపిక,ఏపీ ఆగ్రోస్ మాజీ చైర్మన్ నవీన్ నిశ్చల్,మాజీ సమన్వయకర్త కొండూరు వేణు గోపాల్ రెడ్డి విడివిడిగా తన అనుచరవర్గం తో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ కేక్ కట్ చేశారు. వైయస్సార్ అమర్ రహే ,జోహార్ వైయస్సార్ అనే నినాదాలుచేశారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజాసంక్షేమంతో పాటు రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేశారని స్మరిస్తూ నవీన్ నిచ్చల్ సహకారంతో రైతులకు విత్తన మొక్కజొన్న ప్యాకెట్లు,ఆటో కార్మికులకు యూనిఫామ్ పంపిణీ చేయగా, కొండూరు వేణుగోపాల్ రెడ్డి సహకారంతో రైతులకు ఘనంగా సన్మానం చేసి వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు.వైసీపీ సమన్వయకర్త దీపిక సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇది ఇలా ఉండగా వైయస్సార్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎవరికి వారు రానున్న 2029 ఎన్నికల్లో తమకే అసెంబ్లీ టికెట్ వస్తుందని మీరంతా సహకరించాలని ప్రకటించు కున్నారు. 2029 లో జరిగే ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా తానే ఉంటానని అలా కాని పక్షంలో కూడా స్వతంత్ర అసెంబ్లీ అభ్యర్థిగా కచ్చితంగా పోటీ చేస్తానని నవీన్ నిచ్చల్ తెగేసి చెప్పారు.తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి 2029లో వైసీపీ



అభ్యర్థిగా బరిలో ఉండడం ఖాయమని మీరంతా సహకరించాలని వేణుగోపాల్ రెడ్డి కోరారు. అందరూ కలిసిమెలిసి హిందూపురంలో రానున్న 2029 లో వైసిపి జెండా ఎగర వేయడానికి కృషి చేయాలని వైసీపీ సమన్వయకర్త దీపిక కోరారు. వైసిపి సమన్వయకర్త దీపిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వైసీపీ పరిశీలకుడు రమేష్ రెడ్డి గ్రూప్ రాజకీయాల గురించి తీవ్రంగా ఖండించారు.దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అందరివాడు అని ఆయన జయంతి వేడుకలు ఎవరైనా చేసుకోవచ్చున్నారు.అయితే హిందూపురంలో లో వైసిపి నాయకులు వర్గ విభేదాలతో విడిపోయి బల నిరూపణ కోసం విడివిడిగా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం పద్ధతి కాదని ఖండించారు.పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ సమన్వయకర్త సమక్షంలోనే కార్యక్రమాలు జరగాలని అలాకాకుండా విడివిడిగా కార్యక్రమాలు చేపడితే అట్టి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుం దని వైసిపి పరిశీలకుడు హెచ్చరించారు.

## శాకంబరి అవతారంలో దర్శనమిచ్చిన ఎల్లమ్మ తల్లి..

రామగిరి మేజర్ న్యూస్: ఆషాడ మాసం సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించడం మన తెలుగువారి సంప్రదాయం. రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వగ్రామం వెంకటాపురంలో పరిటాల కుటుంబం ఇలవేల్పు దైవం రేణుక ఎల్లమ్మకు ఆషాడమాసం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి



మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం రేణుక ఎల్లమ్మ శాకంబరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది ఈ సందర్భంగా ఆలయం ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.




# మాజీ ఎమ్మెల్యే ప్రసన్న వ్యాఖ్యలను ఖండించిన సిమెంట్ పోలన్న

## - బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా టీడీపీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న ఖండించారు. మహిళ అని కూడా చూడకుండా సంస్కార రహితంగా మాట్లాడడం దారుణమన్నారు. ప్రశాంతి రెడ్డి ఒక ప్రజాప్రతినిధిగా, ప్రజల మనోభావాలకు ప్రతినిధిగా పనిచేస్తున్న సందర్భంలో వ్యక్తిగత విమర్శలు చేయడం హేయమైన చర్య అన్నారు. తక్షణం ప్రసన్న కుమార్‌రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలపై నోరు పారేసుకోవడం వైసీపీ నేతలకు కొత్తేమి కాదని, గతంలో ఆ పార్టీ అధినేత సొంత చెల్లెలిపైనే దుర్భాషలాడిన ఉదంతాన్ని ఈ సందర్భంగా సిమెంట్ పోలన్న గుర్తు చేశారు. పసుపు చీర కట్టుకుని చంద్రబాబుని కలిసేందుకు వెళ్లారని షర్మిలపై అసభ్యంగా మాట్లాడిన వైసిపి నేతలకు సభ్యతా సంస్కారాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ అధినేత బాటలోనే మిగిలిన నేతలూ నడుస్తున్నారన్నారు. మహిళల పట్ల వైసీపీ నేతలకి ఎలాంటి అభిప్రాయం ఉందో మరోసారి బయటపడిరదన్నారు. మహిళల పట్ల అగౌరవంగా మాట్లాడే వైసీపీ నేతలను ప్రజా జీవితం నుంచి బహిష్కరించాలన్నారు.

# పని వేళలు పాటించండి - 75% హాజరు తప్పని సరి

## ఫోరెన్సిక్ మెడిసిన్, అనాటమీ లను ఆకస్మిక తనిఖీ చేసిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా



అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా,వైస్ ప్రిన్సిపల్స్ ఆచార్య డాక్టర్ మధు,ఆచార్య డాక్టర్ శంకర్ లతో కలిసి అనాటమీ మరియు ఫోరెన్సిక్ డిపార్ట్మెంట్లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈనెల 5 న వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి మంజుల గారి ఆధ్వర్యంలో. జరిగిన వైద్య కళాశాలల ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ ల వీడియో కాన్ఫరెన్స్లో వైద్యుల, ఉపాధ్యాయుల హాజరు 85 నుంచి 90% శాతం కచ్చితంగా ఉండేలా చూడాలని, వైద్య విద్యార్థుల యొక్క హాజరు శాతం కూడా 80% కు తగ్గకుండా చూడాలని తెలిపారని, అందుకనే ఆకస్మిక తనిఖీ చేసి డాక్టర్ల, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు, సీనియర్ రెసిడెంట్లు, యూజీ వైద్య విద్యార్థుల హాజరు శాతాన్ని, తరగతుల విద్యా బోధన షెడ్యూల్స్ ను, సెమినార్ సదస్సుల తీరును విభాగాధిపతులు ఆచార్య డాక్టర్ శంకర్, డాక్టర్ నరేంద్రనాయక్ లను అడిగి తెలుసుకున్నారు. అన్ని రికార్డులను బాగా అమలుపరుస్తున్నారని అభినందించారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థుల పరిశోధన సమాజానికి ఉపయోగపడేలా వారిని తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరెన్సీ డాక్టర్లు డాక్టర్ గాలేటి చంద్రశేఖర్, డాక్టర్ విష్ణు, డాక్టర్ పునర్జీవన్ కుమార్ పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం ముద్దలాపురం గ్రామపంచాయతీ నందు ఎంపీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు జైభీమ్ రావ్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మంగళవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రవణ్ కుమార్ ఆదేశాల మేరకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాప్తాడు నారాయణ , ముద్దులపురం గవర్నమెంట్ స్కూల్ టీచర్ పాల్గొన్నారు.



# ఘనంగా అపర “భగీరథుడి” జయంతి వేడుకలు..

- వైయస్సార్‌కు ఘన నివాళి - సంక్షేమాభివృద్ధి సారథి వైయస్సార్
- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైయస్సార్
- రాష్ట్ర అభివృద్ధి కోసం జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందాం
- నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్





సింగనమల పీసీ ఇంచార్జ్ జూలై 8 మేజర్ న్యూస్:పేద, బడుగు, బలహీన వర్గాలకు నాయకుడిగా, పేదల పెన్నిధిగా ఎన్నో సేవలందించిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ అన్నారు.

శింగనమల నియోజకవర్గం: నియోజకవర్గవ్యాప్తంగా సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో వైయస్సార్ 76వ జయంతిని నియోజకవర్గంలోని ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుక్కరాయసముద్రం, శింగనమల, నార్పల, పుట్లూరు, యల్లనూరు, గార్లదిన్నె మండలాల కేంద్రాల్లో 76వ జయంతి పురస్కరించుకొని దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. శింగనమల ఆసుపత్రి నందు బ్రెడ్ పంపిణీ చేశారు. పుట్లూరులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**సాకే శైలజానాథ్ మాట్లాడుతూ...** ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక పథకాలతో నేటికీ పేదల గుండెల్లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడిగా నిలిచారని అన్నారు. అదే బాటలో ఆయన తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమాభివృద్ధి ధ్యేయంగా పాలన సాగించారని చెప్పారు. కుల, మత, పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు జగన్మోహన్ రెడ్డి అందించారని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు వైయస్సార్ పార్టీ వారికి పథకాలు ఇవ్వకండి అని చెప్పడం సిగ్గుచేటు అన్నారు.దివంగత నేత వైయస్సార్ పాలనలో రైతన్నలకు పెద్దపీట వేసిన ఘనత వైయస్సార్‌కే దక్కుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎంత దూరమైనా వెళ్లి మాట మీద నిలబడే వ్యక్తి వైయస్సార్ అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారం కోసం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఏడాది గడుస్తున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ఎందుకు పథకాలు ఇవ్వలేదని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు.రాజన్న పాలన రావాలంటే రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటే బడుగు, బలహీనవర్గాల ప్రజలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం జరుగుతుందని, రాష్ట్రం ఆర్థిక అభివృద్ధిలో ముందుకు సాగుతుందని అన్నారు. కలిసికట్టుగా పనిచేసే జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు. వైయస్సార్ జయంతిని నియోజకవర్గంలోని ప్రజలు ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలోసింగణమల మండల అధ్యక్షుడుపూల ప్రసాద్ ,బుక్కరాయసముద్రం మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్ రెడ్డి, పుట్లూరు మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, గార్లదిన్నె మండలాధ్యక్షుడు ఎల్లారెడ్డి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అనాధ వృద్ధుల కన్నా

## చెత్త సంపద తయారీ కేంద్రం ఎక్కువనా?

## బెరకా ఆశ్రమానికి జైభీమ్ రావ్ భారత్ పార్టీ అండగా ఉంటుంది



కూడేరు మేజర్ న్యూస్ :కూడేరు మండల కేంద్రంలోని గొట్టుకూరు గ్రామపంచాయతీ నందు ఉన్న బెరకా వృద్ధుల ఆశ్రమంలో వున్నా 50 మంది వృద్ధుల కన్నా అధికారులు కు చెత్త సంపద పరిశ్రమ కేంద్రం ఎక్కువైంది అని. ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త రామప్ప నాయక్ మండల అధికారులు ను ప్రశ్నించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత 16 సంవత్సరాల నుంచి బెరాక వృద్ధ ఆశ్రమంలో అనాథలు. వృద్ధులను, భర్త వదిలేసిన వాళ్లని కన్నకొడుకులు వదిలేసిన తల్లిదండ్రులని అలాంటి వాళ్లను, అనాథ పిల్లలను బెకర ఆశ్రమం కల్పించింది. అని తెలిపారు. లికానీ ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రభుత్వ అధికారులు ఇక్కడ చెత్త సంపద తయారీ కేంద్రం ఏర్పాటు చేశామని, ఇది ప్రభుత్వ భూమి అని వెంటనే ఆశ్రమాన్ని తొలగించాలి. అని. అనాధ వృద్ధులపై జులుం ప్రదర్శించడం హేయమైన చర్య అని తెలిపారు.లి ఆశ్రమం వారు అనాథులకు ఆశ్రయమిచ్చి బాగోగులు చూస్తుంటే. అధికారులు సహాయం చేయడం పోయి. తొలగిస్తామంటూ చెప్పడం ఎంతవరకు సామాన్య న్యాయమని ఈ అధికారులకు ప్రశ్నించారు. ఆశ్రమం తొలగిస్తే ఆ అనాధ వృద్ధులు ఎక్కడికి పోవాలి. ఈ బేరక వృద్ధ ఆశ్రమం జోలికి అధికారులు ఎవరైనా వస్తే. జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో వృద్ధులను తీసుకుని జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో నిరాహార దీక్ష కూర్చుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం అర్బన్ ఇంచార్జ్ నరేష్ కొడవండ్ల జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాప్తాడు నారాయణ బెరాక వృద్ధాశ్రమంలోని వృద్ధులు. పాల్గొన్నారు.